వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 123 విశాఖపట్నం, 22 ఫిబ్రవరి 2023 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో రిపోర్టింగ్- డిటిపి- ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్- సబ్ ఎడిటింగ్- మార్కెటింగ్- అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ కొరకు సంప్రదించండి.
9393949345

## యునైటెడ్ పేమెంట్స్ ఇంటర్ ఫేస్‌కి సింగపూర్ కు చెందిన పేనౌ కు మధ్య రియల్ టైమ్ పేమెంట్ లింకేజి



**విజయవాడ, (పీఐబీ):** భారతదేశాని కి చెందిన యునైటెడ్ పేమెంట్స్ ఇంటర్ ఫేస్ (యుపిఐ) కి మరియు సింగపూర్ కు చెందిన పేనౌ కు మధ్య రియల్ టైమ్ పేమెంట్ లింకేజి ని వర్చువల్ మాధ్యం ద్వారా ప్రారంభించేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ మరియు సింగపూర్ ప్రధాని లీ సీన్ లూంగ్ లు పాల్గొన్నారు. భారతీయ రిజర్వు బ్యాంకు గవర్నరు శ్రీ శక్తికాంత్ దాస్ తో పాటు మానిటరి అథారిటి ఆఫ్ సింగపూర్ యొక్క మేనేజింగ్ డైరెక్టరు శ్రీ రవి మేనన్ వారి వారి మొబైల్ ఫోన్ లను ఉపయోగిస్తూ ఒకరితో మరొకరు లైవ్ క్రాస్ బార్డర్ లావాదేవీ ని పూర్తి చేశారు.

క్లాస్ బార్డర్ పర్ సన్ టు పర్ సన్ (పి2పి) చెల్లింపు సదుపాయాన్ని ప్రవేశ పెట్టిన ఒకటో దేశం గా సింగపూర్ నిలచింది. ఈ సదుపాయం సింగపూర్ లో ఉంటున్న భారతీయ సముదాయానికి, ప్రత్యేకించి ప్రవాసి శ్రమికుల కు/విద్యార్థుల కు సహాయకారి కాగలదు. అంతేకాకుండా, భారతదేశం నుండి సింగపూర్ కు మరియు సింగపూర్ నుండి భారతదేశానికి వెనువెంటనే తక్కువ ఖర్చు తో డబ్బు ను బదలాయించే మాధ్యం ద్వారా డిజిటలీకరణ, ఇంకా ఫిన్ టెక్ ల ప్రయోజనాల ను సామాన్య మానవుల (మిగతా 2లో)

## బార్మర్ రిఫైనరీ రాజస్థాన్ ప్రజలకు ఉద్యోగాలు, అవకాశాలు, ఆనందాన్ని తెస్తుంది



**విజయవాడ, (పీఐబీ):** బార్మర్ రిఫైనరీ రాజస్థాన్ ప్రజలకు ఉద్యోగాలు, అవకాశాలు మరియు ఆనందాన్ని తెస్తుందని ఇది "ఎడారి ఆభరణం"గా మారుతుందని కేంద్ర పెట్రోలియం మరియు సహజ వాయువు శాఖ మంత్రి హర్దీప్ ఎస్. పూరి హెచ్‌పిసిఎల్ రాజస్థాన్ రిఫైనరీ లిమిటెడ్ కాంప్లెక్స్‌లో నేడు విలేకరులతో మాట్లాడుతూ అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆత్మనిర్భర్ భారత్ మరియు మేక్ ఇన్ ఇండియా విజన్ ప్రకారం ఈ ప్రాజెక్టును రూపొందించినట్లు మంత్రి పునరుద్ఘాటించారు.

మంగళవారం పచ్చపద్ర (బార్మర్)లోని హెచ్‌ఆర్‌ఆర్‌ఎల్ కాంప్లెక్స్‌లో మాట్లాడిన కేంద్ర పెట్రోలియం మరియు సహజ వాయువు మంత్రి హర్దీప్ ఎస్.పూరి .

రాజస్థాన్‌లోని బార్మర్‌లో గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ కమ్ పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌లో హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పిసిఎల్) జాయింట్ వెంచర్ కంపెనీ అయిన హెచ్‌పిసిఎల్ రాజస్థాన్ రిఫైనరీ లిమిటెడ్ (హెచ్‌ఆర్‌ఆర్‌ఎల్) మరియు రాజస్థాన్ ప్రభుత్వం (జీఓఆర్)లకు వరుసగా 74% మరియు 26% వాటా ఉంది.

ఈ ప్రాజెక్ట్ 2008లో రూపొందించబడింది. మొదటిగా 2013లో ఆమోదించబడింది. దీనిని పునర్నిర్మించిన అనంతరం 2018 లో భారత ప్రధాన మంత్రి పనులను ప్రారంభించారు.

కోవిడ్ 19 మహమ్మారి కారణంగా 2 సంవత్సరాల తీవ్రమైన ఎదురుదెబ్బలు ఎదుర్కొన్నప్పటికీ 60% కంటే ఎక్కువ ప్రాజెక్టు పూర్తయింది

హెచ్‌ఆర్‌ఆర్‌ఎల్ రిఫైనరీ కాంప్లెక్స్ 9 ఎంఎంటిపిఎ క్రూడ్‌ను ప్రాసెస్ చేస్తుందని మరియు 2.4 మిలియన్ టన్నులకు పైగా పెట్రోకెమికల్స్‌ను ఉత్పత్తి చేస్తుందని అలాగే ఇది పెట్రోకెమికల్స్ కారణంగా దిగుమతి బిల్లును తగ్గిస్తుంది అని కేంద్ర పెట్రోలియం మరియు సహజ వాయువు మంత్రి తెలియజేశారు. ఈ ప్రాజెక్ట్ పశ్చిమ రాజస్థాన్‌కు మాత్రమే కాకుండా 2030 నాటికి 450 ఎంఎంటిపిఎ రిఫైనింగ్ సామర్థ్యాన్ని సాధించాలనే దాని దార్శనికత ఇండస్ట్రియల్ హబ్‌గా ఒక యాంకర్ పరిశ్రమగా పని చేస్తుందని మంత్రి తెలిపారు.


ఈ ప్రాజెక్ట్ పెట్రోకెమికల్స్ దిగుమతి ప్రత్యామ్నాయం విషయంలో భారతదేశానికి స్వావలంబనను తెస్తుందని పూరి తెలిపారు. ప్రస్తుత దిగుమతులు రూ.95000 కోట్లుగా ఉన్నాయని ఈ కాంప్లెక్స్ పోస్ట్ కమిషన్ దిగుమతి బిల్లును రూ.26000 కోట్లు తగ్గిస్తుందని చెప్పారు.

ఉపాధి కల్పన మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి పరంగా ప్రాజెక్ట్ సామాజిక-ఆర్థిక ప్రయోజనాలను తెలిపిన మంత్రి..ప్రాజెక్ట్ కాంప్లెక్స్ మరియు చుట్టుపక్కల సుమారు 35,000 మంది కార్మికులు ఉన్నట్టు చెప్పారు. అలాగే ఈ పరిశ్రమ ద్వారా 1,00,000 మంది కార్మికులకు పరోక్షంగా ఉపాధి లభిస్తుందని తెలిపారు.

దీంతో పాటు 12వ తరగతి వరకు 600 మంది విద్యార్థులకు క్యాటరింగ్ అందించే కో-ఎడ్ స్కూల్ తెరవబడుతుంది. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ "పాఠశాల స్థలం సేకరించబడింది. నిర్మాణ లేఅవుట్ ఖరారు చేయబడింది మరియు నిర్మాణం ప్రారంభించబడింది. ఇది డిసెంబర్ 2023 నాటికి పూర్తవుతుందని భావిస్తున్నారు.ఇది సమీపంలోని మొదటి పాఠశాల అవుతుంది." అని చెప్పారు.

50 పడకల ఆసుపత్రిని కూడా అభివృద్ధి చేస్తున్నట్లు పూరి తెలియజేశారు. ఆ మేరకు (మిగతా 2లో)

## అప్పికొండ ఆలయ అభివృద్ధి కోసం ఎంపి జీవీఎల్‌కి వినతి



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** ప్రసిద్ధ అప్పికొండ శ్రీ సోమేశ్వరస్వామి వారి ఆలయ అభివృద్ధికి సహాయం చేయమని వినతిపత్రం అందజేసిన ఆలయ కమిటీ చైర్మన్ గంగరాజు, బీజేపి గాజువాక అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్ కరణంరెడ్డి నరసింగరావు ,బీజేపి 74వ వార్డు అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ పేర్ల.సత్యారావు తదితరులు. కార్యక్రమంలో 76వ వార్డు అధ్యక్షులు సియ్యాద్రి. అప్పలరాజు , 64వ వార్డు అధ్యక్షులు పేర్ల.అప్పారావు,78వ వార్డు అధ్యక్షులు నాగేశ్వరరావు ,65వ వార్డు ప్రదానకార్యదర్శి రంజిత్ , 65వ వార్డు ఉపాధ్యక్షులు రాహుల్ ,ఆర్.ఎస్.ఎస్ నాయకులు పేర్ల .వెంకటేష్ మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రాజ్యసభ ఎంపి జీవీఎల్ నరసింహారావు వెంటనే స్పందించి సంబందిత అధికారులతో ఫోన్లో మాట్లాడి కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి కి లెటర్ ద్వారా కేంద్రప్రభుత్వం తరపున ప్రసాధం పథకం ద్వారా ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరడంపై ఆలయ కమిటీ మరియు భక్తుల తరపున ఎంపి జీవీఎల్ నరసింహారావుకి ధన్యవాదాలు తెలిపారు.

## వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి సుధాకర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి అయిన సీతం రాజు సుధాకర్‌ను గెలిపించే కీలక బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందని ప్రభుత్వ విప్ చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు.

ఈ మేరకు రావికమతంలో మంగళవారం మండల కన్వీనర్ కంచిపాటి జగ్గారావు క్యాంపు కార్యాలయంలో రావికమతం రోలుగుంట బుచ్చయ్యపేట మండలాలకు చెందిన గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ధర్మశ్రీ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో ప్రజా రంజక పాలన సాగుతుందన్నారు. ఈ నేపథ్యంలో పార్టీ సిద్ధాంతాలను, జగన్మోహన్ రెడ్డి ఆశయాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు గృహసారథులను, సచివాలయ కన్వీనర్లను ఏర్పాటు చేసామన్నారు.. వారిని సమన్వయం చేసుకుంటూత్వరలో జరగనున్న శాసన మండలి ఎన్నికలలో వైసిపి బలపరిచిన అభ్యర్థిని గెలిపించే బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఇంటింటికి వెళ్లి పట్టభద్రుల ఓటర్లను గుర్తించి వైఎస్ఆర్సిపి బలపరిచిన అభ్యర్థి సీతం రాజు సుధాకర్ గెలుపునకు వారిలో అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్రంలో అవినీతి రహిత పాలన సాగుతుందన్నారు. సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి తద్వారా అర్హులను గుర్తించి పథకాలను ప్రతి ఒక్కరికి అందించే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు చెప్పారు. పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలో అభ్యర్థి గెలుపుకై పార్టీ ప్రతిష్టాత్మకంగా స్వీకరించిందని అన్నారు. అందువల్ల గెలుపు బాధ్యతను వైసిపి శ్రేణులు పై ఉంచిందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమం, నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజల ముందుకు వెళుతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో నాటి పరిస్థితి, నేటి పరిస్థితిని ప్రజలు బేరీజు వేసుకుంటున్నారన్నారు. (మిగతా 2లో)

## నగర సుందరీకరణ పనులలో రాజీపడేదే లేదు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మార్చి నెలలో నిర్వహిస్తున్న రెండు సదస్సులకు చేపడుతున్న సుందరీ కరణ పనులలో రాజీపడేదే లేదని జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు పేర్కొన్నారు. మంగళవారం క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా సిరిపురం ద్రోణంరాజు సర్కిల్, గవర్నర్ బంగ్లా, గ్రీన్ పార్క్, నౌరోజీ రోడ్డు, కలక్టర్ ఆఫీసు, నొవాటెల్ హొటల్ వరకు పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర సుందరీకరణ పనులలో రాజీ లేకుండా పనిచేయాలని, మార్చి నెలలో జరిగే సదస్సులకు వచ్చే అతిథులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నగర సుందరీకరణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. రోడ్లుకు ఇరువైపులా ఆకర్షణీయంగా మొక్కలు, పచ్చదనం పెంపొందించాలని మొక్కల విభాగపు అధికారులను ఆదేశించారు. వినియోగంలో లేని ఎలక్ట్రికల్ పోల్స్, గ్రీన్ పార్కు ఎదురుగా ఎలక్ట్రికల్ ఆఫీసు ప్రహరి వద్ద ఉన్న ఎలక్ట్రికల్ పోల్సు ను ఇపిడిసిఎల్ అధికారులతో మాట్లాడి వెంటనే తొలగించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మీడియంలో పోల్సుకు ఉన్న కేబుల్ వైర్లను, ఫుట్పాత్ లపై ఉన్న ఆక్రమణలు తొలగించాలని, చూసేందుకు ఆకర్షణీయంగా కనిపించే విధంగా విఐపి రోడ్డును తీర్చిదిద్దాలని, రోడ్లపై జీబ్రా లైన్లు, సైడ్ లైను వేయాలని, ప్రాంతాలను తెలిపే సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 29వ వార్డు పరిధిలో పారిశుధ్య పనులు సరిగా నిర్వహించనందున ఆ వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ సస్పెండు చేయాలని (మిగతా 2లో)

## గుండెలనిండా తెలుగు నిండి ఉండాలి




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మన గుండెల నిండా తెలుగు నిండి ఉండాలని ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం ఏయూ టిఎల్ఎన్ సభా మందిరంలో ఆంధ్రవిశ్వవిద్యాలయం తెలుగు విభాగం, సమైక్య భారతి సంయుక్తంగా నిర్వహించిన రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు 'అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం- తెలుగు ప్రాశస్త్యం'ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాటాడుతూ భారతీయుల్లో ఎన్నో వైవిధ్యతలు ఉన్నా వారికి ఐక్యం చేస్తున్నది మన సంస్కృతులేనన్నారు. ప్రపంచానికి అనుగుణంగా మన జీవనం మారిపోతోందన్నారు. భాషకు మరింత మాధుర్యాన్ని జోడించే దిశగా యువత పనిచేయాలన్నారు. భవిష్యత్ తరానికి భాషను అందించే బాధ్యత యువతపై ఉందన్నారు. దృశ్య, శ్రవణ మాధ్యమాలను ప్రభావవంతంగా ఉపయోగించుకుంటూ వర్తమాన సమాజానికి మాతృభాషని మరింత సమర్ధవంతంగా అందించే ప్రయత్నం జరగాలని సూచించారు. తెలుగు వారికే ప్రత్యేకమైనదిగా అవధాన ప్రక్రియ నిలుస్తుందన్నారు. మాతృభాషపై మక్కువతో వచ్చిన అందరికీ ప్రపంచ మాతృభాష దినోత్సవ శుభాకాంక్షలు అంటూ వీసీ ప్రసాద రెడ్డి తన ప్రసంగాన్ని తెలుగులో ప్రారంభించారు. గజేంద్రమోక్షం లోని పద్యాలను చదివి వినిపించారు. చిన్నతనంలో పాఠశాల స్థాయిలో చదువుకున్న తెలుగు వ్యాసాలను వినిపించి సభికులను ఆశ్చర్యానికి గురిచేసారు.

ఆర్ట్స్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ.నరసింహారావు మాట్లాడుతూ ఏయూ కళలకు నిలయమన్నారు. తెగులు భాషకు ఇస్తున్న గౌరవంగా ఈ సదస్సు నిలుస్తోందన్నారు. భాషాభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. సమైక్య భారతి జాతీయ గౌరవ అద్యక్షులు మూర్తి రేమెళ్ల మాట్లాడుతూ భాషకు అంతర్జాతీయ వేదికలు కావాలన్నారు. ప్రతీ సంవత్సరం ఇటువంటి సభలకు రాష్ట్రంలో విశ్వవిద్యాలయాలలో నిర్వహిస్తామన్నారు. పరిశోధకులకు ప్రేరణగా ఈ సదస్సులు నిలుస్తాయన్నారు.

తెలుగు విభాగాధిపతి ఆచార్య జర్రా అప్పారావు మాట్లాడుతూ నీతిని బోధించేదిగా మాతృభాషను చెప్పవచ్చునన్నారు. జీవనదిగా మాతృభాష నిలుస్తుందన్నారు. ఏయూ అధికారులు అందించిన (మిగతా 2లో)

## గవర్నర్ హరిచందన్ కు ఏపీ ఘన వీడ్కోలు




ఏపీ నుంచి బదిలీపై వెళ్తున్న గవర్నర్ హరిచందన్ కు ప్రభుత్వం ఇవాళ ఘనంగా వీడ్కోలు పలికింది. రాజ్ భవన్ లో జరిగిన కార్యక్రమంలో సీఎం జగన్ హాజరై గవర్నర్ కు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఉద్వేగ భరిత సన్నివేశాలు చోటు చేసుకున్నాయి. అలాగే గవర్నర్, సీఎం జగన్ ఇద్దరూ ఉద్వేగానికి లోనయ్యారు.

గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ కు ఏపీ ప్రజల తరపున ప్రభుత్వం తరపున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు సీఎం జగన్ తెలిపారు. గవర్నర్ వ్యవస్థకు నిండుతనం తీసుకువచ్చారంటూ ఆయనపై ప్రశంసలు కురిపించారు. రాజ్యాంగ వ్యవస్థ ఎలా ఉండాలో ఆచరణలో చూపించారన్నారు. గవర్నర్ వ్యవస్థకు ప్రభుత్వానికి, అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మధ్య ఇబ్బందులు చూస్తున్నామని, కానీ ఏపీలో ఆ పరిస్థితి లేదన్నారు. గవర్నర్ స్వాతంత్ర సమరయోధులని, ఒరిస్సా ప్రభుత్వంలో మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించి తనదైన ముద్ర వేశారని జగన్ కొనియాడారు. ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో రికార్డ్ కూడా సృష్టించారన్నారు.గవర్నర్ సతీమణి సుప్రజా హరిచందన్ గవర్నర్ కు తోడుగా ఉన్నారని జగన్ తెలిపారు. విశ్వభూషన్ కు భగవంతుని ఆశీర్వాదాలు ఉండాలని కోరుకుంటున్నానన్నారు. మీ తీపి జ్ఞాపకాలు మాకు ఎప్పటికీ ఉంటాయని జగన్ తెలిపారు.

ఈ సందర్భంగా విశ్వభూషన్ హరిచందన్ కూడా అంతే ఉద్వేగానికి లోనయ్యారు. ఆంధ్రప్రదేశ్ తనకు చాలా దగ్గరైన రాష్ట్రమన్నారు. ఉదయం కనకదుర్గ ఆశీస్సులు తీసుకున్నానని, ఆంధ్రప్రదేశ్ (మిగతా 2లో)

# దేశం ఏదైనా కష్టాల్లో ఉంటే మానవత్వంతో సాయం చేయడమే భారత విధానం

**న్యూఢిల్లీ:** ప్రపంచమంతా ఒకటే కుటుంబమని, ఎవరికి ఏ సమస్య వచ్చినా తక్షణమే స్పందించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఇతరులకు సాయం చేసేవారు నిస్వార్థులని, ఇది వ్యక్తులకే కాకుండా దేశాలకు కూడా వర్తిస్తుందని చెప్పారు. అనేక సంవత్సరాలుగా భారత్ నిస్వార్థంగా సాయం చేస్తూ మంచి పేరు తెచ్చుకుందని చెప్పారు. దేశం ఏదైనా కష్టాల్లో ఉంటే మానవత్వంతో సాయం చేయడమే భారత విధానమన్నారు. తుర్కియేసిరియాల్లో భూకంప బాధితులకు సేవలు అందించి వచ్చిన భారత సహాయక బృందాలతో ప్రధాని ఢిల్లీలోని తన నివాసంలో సమావేశమయ్యారు. రెండు దేశాల్లో వారు 10 రోజుల పాటు అందించిన సేవలను ప్రధాని కొనియాడారు. గతంలో ఆఫ్ఘనిస్థాన్, ఉక్రెయిన్, నేపాల్, శ్రీలంక, మాల్దీవుల్లోనూ భారత సహాయక బృందాలు విశేష సేవలందించాయని మోదీ కీర్తించారు. డాగ్ స్క్వాడ్ సామర్థ్యం పెరిగిందని మోదీ చెప్పారు. గుజరాత్ భూకంపవేళ 2001లో తాను వాలంటీర్‌గా సేవలందించానని, ఆ సమయంలో సేవలు ఎంత కష్టమో తనకు తెలుసన్నారు. విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటున్న దేశాల్లో భారత జెండాతో సహాయక బృందాలు రాగానే బాధిత దేశాల ప్రజల్లో భరోసా పెరుగుతోందని, ఎన్డీఆర్ఎఫ్ కీర్తి నలుదిశలా వ్యాపిస్తోందని ప్రధాని ప్రశంసించారు.తుర్కియేసిరియాల్లో సేవలు ముగించుకుని భారత బృందాలన్నీ నిన్ననే న్యూఢిల్లీ చేరుకున్నాయి. నిన్న భారత బృందాలు స్వదేశానికి వస్తుండగా తుర్కియే సిరియాల్లో చాలా చోట్లా ప్రజలు చప్పట్లతో స్వాగతించారు. వరుసగా నిల్చుని చప్పట్లతో తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. కొందరైతే భారత సహాయక బృందాల వారితో ఆటోగ్రాఫ్‌లు కూడా తీసుకున్నారు.తుర్కియే, సిరియాల్లో రెండు వారాల క్రితం 7.8 తీవ్రతతో భారీ భూకంపం సంభవించింది. భూకంపం ధాటికి లక్షల ఇళ్లు, భవనాలు నేల కూలాయి. వేలాది మంది శిథిలాల కింద చిక్కుకొని 46 వేల మందికి పైగా మృత్యువాత పడ్డారు.భూకంపం సంభవించిన వెంటనే ఆపరేషన్ దోస్త్ పేరిట భారత ప్రభుత్వం సహాయక బృందాలతో పాటు సహాయక సామాగ్రిని, ఔషదాలను పంపింది. డాగ్ స్క్వాడ్‌లను కూడా పంపించింది. నుర్‌దాగీ, అంటక్యా ప్రాంతాల్లో 12 రోజుల పాటు భారత సహాయక బృందాలు సేవలందించాయి. ఎన్డీఆర్ఎఫ్‌తో పాటు భారత సైన్యం కూడా వైద్య సేవల్లో పాలుపంచుకుంది. గాయపడ్డవారికి సైనిక డాక్టర్లు, నర్సులు సేవలందించారు. అనేకమంది ప్రాణాలు కాపాడారు. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది అయితే రేయింబవళ్లూ శిథిలాలను తొలగిస్తూ అనేకమందిని కాపాడారు. తుర్కియే, సిరియా దేశాల సిబ్బందితో పాటు స్థానికుల సహకారం కూడా తీసుకుని అనేక మంది ప్రాణాలను ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది కాపాడారు. భారత సహాయక బృందాల సేవలను ఐక్యరాజ్యసమితి సహా అనేక దేశాలు మెచ్చుకున్నాయి.కష్టకాలంలో సత్వరమే స్పందించి సహాయక బృందాలను పంపినందుకు తుర్కియే, సిరియా భారత ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపాయి. భూకంపవేళ రావాలనుకున్న పాక్ ప్రధానిని తుర్కియే వద్దంది.

# గృహ నిర్మాణ పనుల్లో స్టేజ్ వారీగా పురోగతి సాధించాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** గృహనిర్మాణ పనులలో స్టేజి వారీగా పురోగతి సాధించాలని సంయుక్త కలెక్టరు ఒ. ఆనంద్ తెలిపారు. హౌసింగు, నాడు నేడు, గ్రామీణనీటిసరఫరా, నరేగాపనులు, పంచాయతీ, రెవిన్యూ శాఖల ద్వారా అమలవుచున్న ప్రభుత్వ పథకాల లక్ష్యాలఛేదనపై మండల అధికారులతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీక్షా సమావేశంలో సంయుక్త కలెక్టరు మాట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేయాలని, స్టేజి వారీగా పనులు వేగవంతం చేసి సమయంలోగా గృహనిర్మాణాలు పూర్తిచేయలన్నారు. ఇంటి నిర్మాణం మొదలు పెట్టిన లబ్దిదారులకు మెటీరియల్ అందించాలని, తుదిదశలో గల గృహనిర్మాణాలు పూర్తిచేయాలని తెలిపారు. గృహనిర్మాణాలకు సంబంధించి భూసేకరణ, భూమి చదునుచేయడం, రాళ్లు పాతడం సంబంధించిన బిల్లులు వివరాలను వెంటనే పంపించాలని తెలిపారు. కొత్త లేవుట్ లకు సంబంధించిన నిధుల వివరాలనుకూడా తెలియ జేయాలన్నారు. రెవిన్యూ శాఖకు సంబంధించి మ్యుటేషన్లు, కరెక్షన్లు పూర్తిచేయాలని తెలిపారు. తహశీల్దార్ల స్థాయిలో గల పెండింగును వెంటనే పూర్తిచేయాలన్నారు. ఫీల్డ్ పి.ఒ.ఎల్.ఆర్. పనులు త్వరగా పూర్తిచేయాలని, గ్రామ రెవిన్యూ అధికారులు జమాబంది నిర్వహించి ప్రతి సర్వే నంబరులో సాగుదారుల వివరాలు నమోదు చేయాలని, రికార్డులలో అవసరమైన మార్పులు చేపట్టి సరయైనరికార్డు తయారు చేయాలని తెలిపారు. మ్యుటేషన్ సంబంధించి కొనుగోలు జరిగిన భూములు, చనిపోయిన వారి భూములు వారసులకు బదలాయింపు, పంపకాలు జరిగిన వివరాలను నమోదు పూర్తిచేయాలని తెలిపారు. భూరికార్డులను సరిచేసి రీసర్వేకు సిద్దంచేయాలని ఆదేశించారు. మార్కెట్ గోదాములు, వి.ఎల్.సి.ఎ. సెంటర్లు, ఎస్.డబ్ల్యు.పి.సి. కేంద్రాల నిర్మాణాలకు కావలసిన స్థలసేకరణ పూర్తిచేయాలన్నారు.

ఈ సమీక్షా సమావేశంలో ఐ.టి.డి.ఎ. ప్రాజెక్టు అధికారి సి. విష్ణుచరణ్, పాలకొండ సబ్ కలెక్టరు నూరుల్ కమర్, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత, జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.వి.రమణ, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.రఘురాం, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవడం ద్వారా బాధ్యతాయుతంగా మెలుగుతూ ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని ఐఎస్ టీడీ జాతీయ కౌన్సిల్ సభ్యులు, హెచ్ పీ సీ ఎల్ విశాఖ రిఫైనరీ చీఫ్ జనరల్ మేనేజర్ నగేష్ సూచించారు. జాతీయ నిర్వహణ దినోత్సవం సందర్భంగా గాయత్రీ విద్యా పరిషత్ ఇండియన్ సొసైటీ ఫర్ ట్రెనింగ్ అండ్ డెవలప్‌మెంట్‌తో కలిసి లీడర్‌షిప్ స్కిల్స్‌పై సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి మరియు హాజరైన నగేష్ మాట్లాడుతూ పలు




అనుభవాలను పంచుకున్నారు. కెరీర్ సక్సెస్ కోసం లీడర్‌షిప్ స్కిల్స్‌పై అధ్యాపకులు, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ రజనీ, డైరెక్టర్ ప్రొఫెసర్ జి.సోమేశ్వర రావు, హెచ్‌ఓడీ ప్రొఫెసర్ కెఎస్ బోస్, అధ్యాపకులు, ఐఎస్‌టిడి విశాఖపట్నం చాప్టర్ చైర్మన్ డాక్టర్ ఓఆర్ఎం రావు, గౌరవ కార్యదర్శి డాక్టర్ హేమ యడవల్లి, ఐఎస్‌టిడి సభ్యులు పాల్గొన్నారు.

## పంచాంగం

బుధవారం 22 -02-2023
శుభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం శిశిర రుతువు
ఫాల్గుణ మాసం

తిథి : శు. విదియ ఉ. 09.31
నక్షత్రం : పూర్వాభాద్ర ఉ. 10.31
వర్జ్యం : రా. 07.22 ల 08.54 వ




సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607


# జివిఎంసి కమిషనర్ ను కలిసిన ప్రపంచ బ్యాంకు బృందం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్మార్ట్ సిటీస్ ప్రాజెక్టులలో భాగంగా జివిఎంసి పరిధిలో చేపడుతున్న పనుల పురోగతి, ఆర్థిక పరిస్థితులు తెలుసుకునేందుకు ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ బృందం మంగళవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని ఆయన ఛాంబర్ లో కలిసారు. ఈ సందర్భంగా జివిఎంసి స్మార్ట్ సిటీస్ ప్రాజెక్టులలో చేపడుతున్న పనులు, వాటి ఆర్థిక పరిస్థితులు కమిషనర్ ను అడిగి తెలుసుకున్నారు. నగరంలో పార్కులు, స్కూలు, సోలార్ విద్యుత్ ప్రాజెక్ట్, రోడ్లు, సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మాణం మొదలైన పనుల పురోగతిని, వాటి ఆర్థిక పరిస్థితిని బృందానికి కమిషనర్ వివరించారు. ఈ సందర్భంగా బృందం సభ్యులు మాట్లాడుతూ జివిఎంసి చేపడుతున్న ప్రాజెక్టుల అభివృద్ధి సంతృప్తి నిచ్చాయని కమిషనర్ కు తెలుపుతూ కొన్ని సూచనలు చేసారు.

ఈ కార్యక్రమంలో ప్రపంచ బ్యాంకు బృందాల సభ్యులు విజయ్, నీరజ్, మోతీ, అభిషేక్, జివిఎంసి నుండి స్మార్ట్ సిటీ మేనేజర్ ఆనంద్, చార్టెడ్ అక్కొంటంట్ సిహెచ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# (మొదటి పేజీ తరువాయిలు)

## యునైటెడ్ పేమెంట్స్ ఇంటర్ ఫేస్‌కి సింగపూర్ కు చెందిన పేనౌ కు మధ్య రియల్ టైమ్ పేమెంట్ లింకేజి

చెంత కు చేర్చుతుంది. క్యుఆర్ కోడ్ యొక్క మాధ్యం ద్వారా యుపిఐ చెల్లింపుల ను స్వీకరించడం అనేది సింగపూర్ లో ఎంపిక చేసిన కొన్ని మర్చంట్ అవుట్ లెట్ ల లో ఇప్పటికే అందుబాటు లో ఉంది.

వర్చువల్ మాధ్యం ద్వారా ఈ తరహా ప్రారంభ కార్యక్రమం నిర్వహణ కు పూర్వమే ఇరువురు ప్రధాన మంత్రుల మధ్య టెలిఫోన్ ద్వారా సంభాషణ చోటుచేసుకొందిబీ ఆ సంభాషణ లో భాగం గా పరస్పర హితం ముడిపడ్డ రంగాల ను గురించినటువంటి చర్చలు జరిగాయి. భారతదేశం-సింగపూర్ సంబంధాన్ని ముందుకు తీసుకు పోవడం లో ప్రధాని శ్రీ లీ సీన్ లూంగ్ యొక్క భాగస్వామ్యానికి గాను ప్రధాన మంత్రి ధన్యవాదాల ను తెలియ జేశారు. జి20 కి భారతదేశం అధ్యక్షత వహిస్తున్న ప్రస్తుత కాలం లో లీ సీన్ లూంగ్ తో కలసి పనిచేయాలని ఆశపడుతున్నానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

## బార్మర్ రిఫైనరీ రాజస్థాన్ ప్రజలకు ఉద్యోగాలు, అవకాశాలు, ఆనందాన్ని తెస్తుంది

భూమిని స్వాధీనం చేసుకున్నామని డిసెంబర్ 2023 నాటికి ఆస్పత్రి పూర్తవుతుందని వెల్లడించారు.

రిఫైనరీ ఏర్పాటు వల్ల ఈ ప్రాంతంలో కనెక్టివిటీ పెరగడం గురించి మంత్రి మాట్లాడుతూ..చుట్టుపక్కల గ్రామాలకు రోడ్ల నిర్మాణం ఈ ప్రాంతంలో కనెక్టివిటీని మెరుగుపరచడంలో దోహదపడుతుందని అన్నారు.

ఈ ప్రాజెక్టు వల్ల పర్యావరణ ప్రయోజనాల గురించి కూడా మంత్రి ప్రస్తావించారు. రిఫైనరీ కాంప్లెక్స్‌లో డెమోయిసెల్లే క్రేన్ వంటి వలస పక్షులకు చిత్తడి నేల ఆవాసాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు. పర్యావరణానికి మేలు చేసే ఇతర పనులలో సహజ ఉపరితల నీటి వనరుల పునరుజ్జీవనం మరియు పచ్చపద్ర నుండి ఖేడ్ వరకు అవెన్యూ ప్లాంటేషన్ వంటివి ఉన్నాయి. అలాగే కాంప్లెక్స్‌లోని ఎడారి భూములను భూమిలో అధిక ఉప్పును పరిగణనలోకి తీసుకుని గ్రీన్ బెల్ట్‌గా మార్చడానికి ఏఎఫ్ఆర్ఐ అధ్యయనం చేస్తోంది. సిఫార్సులు అందిన తర్వాత డిపాజిట్ పనుల కింద అటవీ శాఖ సహకారంతో ప్లాంటేషన్‌ను చేపడతామని మంత్రి తెలిపారు.

ఈ ప్రాజెక్ట్ వల్ల ఆదాయం పెరగడం గురించి మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ఖజానాకు పెట్రోలియం రంగం యొక్క మొత్తం వార్షిక సహకారం దాదాపు రూ. 27,500 కోట్లుగా ఉంటుందని చెప్పారు. అందులో రిఫైనరీ కాంప్లెక్స్ ద్వారా రూ. 5,150 కోట్లు ఉంటుందని.. ఉత్పత్తుల ఎగుమతుల ద్వారా సుమారు రూ. 12,250 కోట్ల విలువైన విదేశీ మారక ద్రవ్యం వస్తుందని చెప్పారు.

ఈ ప్రాజెక్టు ఈ ప్రాంతంలో పారిశ్రామిక అభివృద్ధికి ఊతం ఇస్తుందని భావిస్తున్నారు. నిర్మాణ దశలో ఈ ప్రాజెక్ట్ నిర్మాణ పరిశ్రమ, మెకానికల్ ఫ్యాబ్రికేషన్ దుకాణాలు, మ్యాచింగ్ మరియు అసెంబ్లీ యూనిట్లు, క్రేన్లు, ట్రెలర్స్, జెసిబి మొదలైన భారీ పరికరాల సరఫరా, రవాణా మరియు ఆతిథ్య పరిశ్రమ, ఆటోమోటివ్ విడిభాగాలు మరియు సేవలు మరియు ఇసుక బ్లాస్టింగ్ మరియు పెయింటింగ్ దుకాణాల వృద్ధికి దారి తీస్తుంది.

అలాగే చిన్న తరహా పరిశ్రమలకు సంబంధించిన ఇంజెక్షన్ మౌల్డింగ్, ఫర్నిచర్‌కు సంబంధిన క్రోకరీ, స్టోరేజ్ ట్యాంకులు, బల్క్ కంటైనర్‌లబీ ఆటో మోల్డింగ్, ప్యాకేజింగ్, మెడికల్ ఎక్విప్‌మెంట్ మొదలైనవిబీ కంటైనర్లు మొదలైన వాటి తయారీకి బ్లో మౌల్డింగ్: రోటోమోల్డింగ్: నీటి ట్యాంకులు, కంటైనర్లుబీ ఫిలింమ్స్, సిమెంట్ సంచులు, చుట్టే పదార్థం, అంటుకునే టేపులు టైర్లు, ఫార్మాస్యూటికల్, డిటర్జెంట్లు, పెర్ఫ్యూమ్‌లు, ఇంక్‌లు, నెయిల్ పాలిష్, పెయింట్ థిన్నర్స్ మొదలైనవి కూడా అభివృద్ధి చెందుతాయి

ఇది కెమికల్, పెట్రోకెమికల్ %ం% ప్లాంట్ పరికరాల తయారీ వంటి ప్రధాన దిగువ పరిశ్రమల అభివృద్ధికి కూడా దారి తీస్తుంది.

హెచ్‌ఆర్‌ఆర్‌ఎల్ రబ్బర్‌ను తయారు చేయడానికి ముడిసరుకు అయిన బుటాడిన్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది టైర్ పరిశ్రమలో ఎక్కువగా ఉపయోగించబడుతుంది. ఇది ఆటోమోటివ్ పరిశ్రమకు ఊపునిస్తుంది. ప్రస్తుతం భారతదేశం దాదాపు 300 కెటిపిఏ సింథటిక్ రబ్బరును దిగుమతి చేసుకుంటోంది. కీలకమైన ముడిపదార్థమైన బుటాడిన్ లభ్యత కారణంగా సింథటిక్ రబ్బరు గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. ఆటోమోటివ్ పరిశ్రమలో భారతదేశం అధిక వృద్ధి పథంలో ఉన్నందున ఈ విభాగంలో బుటాడిన్ ఉత్ప్రేరక పాత్ర పోషిస్తుంది.

## వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి సుధాకర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

2024లో వైసిపి గెలవడం చారిత్రక అవసరమని అన్నారు. మరలా ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి పదవి చేపట్టి రాష్ట్ర భవిష్యత్తును ఆదర్శప్రాయంగా తీర్చిదిద్దగలరని ఆశ భావాన్ని వ్యక్తం చేశారు. 2024లో జరిగే సార్వత్ర సార్వత్రిక ఎన్నికలకు ఇప్పుడు జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలు సెమీఫైనల్ లాంటివని అందువల్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేసి సీతం రాజు సుధాకర్ గెలుపుకు కృషి చేయాలని కోరారు .. ఈ కార్యక్రమంలో మూడు మండలాలకు చెందిన వైఎస్ఆర్సిపి టాస్క్ ఫోర్స్ ప్రతినిధులు హాజరయ్యారు.

## నగర సుందరీకరణ పనులలో రాజీపడేదే లేదు

అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసిరావును ఆదేశించారు. అనంతరం నొవాటెల్ హోటల్ బీచ్ రోడ్డు వద్ద ఉన్న వాహనాల పార్కింగ్ ప్రాంతంలోనూ, పార్కులో జరుగుతున్న ఇంజనీరింగ్ పనులు పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేసారు.

ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ శివప్రసాద్, పర్యవేక్షక ఇంజనీరు సత్యనారాయణ రాజు, కార్యనిర్వాహక ఇంజనీర్లు శ్రీనివాస్, రమణ, ఎఎంఓహెచ్ డాక్టర్ ఎన్ కిషోర్, ఎసిపిలు వెంకటేశ్వర రావు, వినయ ప్రసాద్, ఉప కార్య నిర్వాహక ఇంజనీరు సత్యనారాయణ, ప్రజారోగ్యపు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గుండెలనిండా తెలుగు నిండి ఉండాలి

సహకారంతో ఈ సదస్సు నిర్వహణ సాధ్యపడిందన్నారు.

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పూర్వ ఆచార్యులు శలాక రఘునాథ శర్మ మాట్లాడుతూ తెగులు భాష గొప్పదనాన్ని వివరిస్తూ పరభాషల అవసరాన్ని వివరించారు. తెలుగు జాతీయాలకు, ఇతర జాతీయాలకు మధ్య తేడాలను వివరించారు.తెలుగు భాషలో ఒకరకమైన తాత్విక రహస్యాలు దాగున్నాయని చెప్పారు. నూతన పదాలను తయారు చేసుకునే వెసులుబాటు తెలుగు భాషకే సాధ్యమన్నారు. ఎన్నో రకాల భాషల నుంచి వచ్చిన పదాలను మన భాషలో ఇముడ్చుకొనే గొప్ప భాషగా మన తెలుగు భాష నిలుస్తుందన్నారు. ప్యారిస్ నుంచి వచ్చిన తెలుగు భాషాభిమాని డేనియల్ నేజర్స్ దేవదేవ మహాదేవ శ్లోకంతో ప్రారంభించారు. తాను తెలుగు తల్లికి పెంపుడు కొడుకువంటి వాడినన్నారు. మాతృభాషతో ఆలోచన శక్తి పెరుగుతుందన్నారు. తమ మాతృభాష ఫ్రెంచ్ అని అధికంగా దీనిలోనే మాట్లాడుతామన్నారు. అవసరానికే ఆంగ్లాన్ని మాట్లాడటం జరుగుతుందన్నారు. తెలుగు ఉచ్ఛారణ చాలా గొప్పగా, అందంగా ఉంటుందన్నారు.

కార్యక్రమంలో ఆచార్య వెలమల సిమ్మన్న, ఆచార్య కె.శ్రీనివాస్, సాలూరు వాసూ రావు, డాక్టర్ కె.రత్నశేఖర్, డాక్టర్ బూసి వెంకట స్వామి, డాక్టర్ ఏ.సీతారత్నం విభాగ ఆచార్యులు, పరిశోధకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సదస్సు ప్రత్యేక సంచికను వీసీ ప్రసాద రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం అతిధులను వర్సిటీ తరపున ఘనంగా సత్కరించారు.

## గవర్నర్ హరిచందన్ కు ఏపీ ఘన వీడ్కోలు

ప్రజలు తనపై ఎంతో ప్రేమ అభిమానం చూపించారని గవర్నర్ తెలిపారు. సీఎం జగన్ తనపై చూపించిన ఆత్మీయత ఎప్పటికి మర్చిపోలేనన్నారు. ప్రజల సమస్యల పైనే గవర్నర్ రాష్ట్ర ప్రభుత్వం సంబంధాలు ఉంటాయన్నారు.

ఏపీలో అనేక సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని, రైతు భరోసా కేంద్రాలు ముఖ్యమైన కార్యక్రమం అని గవర్నర్ తెలిపారు. తాను కూడా పలు ఆర్బీకేలకు వెళ్లానన్నారు.రైతు భరోసా కేంద్రాలు దేశానికి ఆదర్శమన్నారు. ప్రధాని కూడా రైతుభరోసా కేంద్రాలపై ప్రశంసలు కురిపించారని గుర్తుచేశారు. మనం ఏ పదవి లో ఉన్న గవర్నర్ సీఎం లేక సోషల్ వర్కర్ ప్రజల కోసమే పని చేయాలన్నారు. ప్రజలపైనే ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. న్యాయ, కార్య నిర్వాహక, శాసన వ్యవస్థలను గౌరవిస్తూ పనిచేయాలన్నారు. ఏపీ ప్రజల ప్రేమ ఆప్యాయతలను మర్చిపోలేనని గవర్నర్ తెలిపారు. తన ఆఖరి ఊపిరివరకు ఆంధ్రప్రదేశ్ ను మర్చిపోలేనన్నారు.

# ఏపీ వైద్య రంగంలో మరో మైలురాయి

**విజయనగరం :** ఏపీ వైద్య ఆరోగ్య రంగంలో మరో మైలు రాయి వచ్చి చేరిందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల నిర్మాణాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని పేర్కొన్నారు. అందులోభాగంగానే తొలుత విజయనగరంలో ఈ ఏడాది నుంచి ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రారంభించేందుకు జాతీయ వైద్య మండలి (ఎన్ ఎంసీ ) అనుమతులు మంజూరు చేసిందని వెల్లడించారు. ఈ నెల మూడో తేదీన ఎన్ ఎం సీ విజయనగరం ప్రభుత్వ మెడికల్ కళాశాలలలో తనిఖీలు నిర్వహించిందని చెప్పారు. ఆ సమయంలో అక్కడి నిర్మాణాలు, బోధనా, బోధనేతర సిబ్బంది, వసతులు, ఏర్పాటు చేసిన ల్యాబ్‌లు, లైబ్రరీ, హాస్టళ్లు, ఆస్పత్రి, బోధనా సిబ్బంది అనుభవం, వారి పబ్లికేషన్లు, అందుబాటులో ఉన్న నర్సింగ్, పారామెడికల్ సిబ్బంది... ఇలా అన్ని అంశాలను ఎన్ ఎంసీ క్షుణ్ణంగా పరిశీలిచిందని వివరించారు. ప్రభుత్వం సమకూర్చిన వసతులు, సిబ్బంది నియామకాలతో సహా అన్ని అంశాలపై సంతృప్తి చెందిన ఎన్ ఎంసీ ఈ ఏడాది నుంచే తరగుతులు నిర్వహించుకోవడానికి అనుమతులు మంజూరు చేసిందని వివరించారు. ఆ మేరకు మంగళవారం ఉత్తర్వులు ప్రభుత్వానికి అందాయని చెప్పారు. మొత్తం 150 సీట్లు మంజూరు చేస్తూ ఎన్ ఎంసీ అనుమతులు మంజూరు చేసిందన్నారు. రాష్ట్రంలో మొత్తం రూ.8500 కోట్లతో మొత్తం 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలల నిర్మాణాన్ని జగనన్న చేపట్టారని తెలిపారు. వీటిలో తొలిసారిగా ఉత్తరాంధ్రకు చెందిన విజయనగరం కళాశాలకు అనుమతులు రావడం మనందరికీ గర్వకారణమని పేర్కొన్నారు.

మరో నాలుగు కళాశాలలకు కూడా ఈ విద్యా సంవత్సరం నుంచే రాష్ట్రంలో మరో నాలుగు ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కూడా ప్రారంభించాలనే దృఢ నిశ్చయంతో ప్రభుత్వం ముందుకు వెళుతోందని పేర్కొన్నారు. మచిలీపట్టణం, ఏలూరు, విజయనగరం, నంద్యాల, రాజమండ్రిల్లోనూ వైద్య కళాశాలలు ప్రారంభమయ్యేలా ఇప్పటికే అన్ని వసతులు సమకూర్చుతున్నామన్నారు. అధికారులు నిర్విరామంగా కృషి చేస్తున్నారని తెలిపారు. ఆయా కళాశాలలకు అనుమతులు మంజూరయ్యేలా సిబ్బంది నియామకాలు ఇప్పటికే పూర్తి చేశామని తెలిపారు. నూతన కళాశాలలకు సంబంధించి లైబ్రరీల నిర్మాణం, కావాల్సిన ఫర్నిచర్, పుస్తకాలు, వైద్య పరికరాల కొనుగోలు... ఇలా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. పీజీ సీట్లను రాష్ట్రంలో గణనీయంగా పెంచుకునే విషయంలోనూ జగనన్న ప్రభుత్వం విజయం సాధించిందని మంత్రి తెలిపారు. 2019లో రాష్ట్రంలో మొత్తం 911 పీజీ సీట్లు ఉండేవని, ఇప్పుడు ఈ సీట్ల సంఖ్య ఏకంగా 1249 కు పెంచుకోగలిగామని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంస్కరణల ఫలితంగానే ఇది సాధ్యమైందని వెల్లడించారు. ఈ ఏడాది కూడా మరో 637 సీట్ల పెంపుదలకు ప్రయత్నిస్తున్నామని, ఆ ప్రయత్నంలో ఇప్పటివరకు 90 సీట్లను అదనంగా సాధించగలిగామని వివరించారు.

# ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బగాది జగన్నాథ రావు అన్నారు. కొమరాడ మండలం ఆర్.ఆర్. బి.పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి ఉలిపిరి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మంగళ వారం సందర్శించారు. విద్యార్థినులతో మాట్లాడి అందరి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. భోజన కార్యక్రమంలో ఆహారాన్ని తనిఖీ చేశారు. శుభ్రమైన త్రాగు నీరు, పౌష్టికాహారం అందరు విద్యార్థినులకు అందించాలని ఉపాధ్యాయులను సూచించారు. పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం అన్నారు. ఆరోగ్యం బాగుంటే విద్యపై శ్రద్ధ పెట్టగలరని ఆయన చెప్పారు. పౌష్టిక ఆహారం తీసుకోక పోవడం వలన రక్త హీనత వస్తుందని ఆయన అన్నారు. విద్యార్థినులకు రక్త పరీక్షలు చేయించిన రికార్డులను తనిఖీ చేశారు. విద్యార్థినుల హిమోగ్లోబిన్ వివరాలతో తీవ్ర రక్త హీనత, సాధారణ రక్త హీనత ఉన్న వారి వివరాలు పరిశీలించి ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు వేసుకుంటున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ లో భాగంగా డి.ఇ.సి, అల్బెండజోల్ మాత్రలు వేసుకున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. కడుపులో నులి పురుగుల నివారణకు డి.ఇ.సి, అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని చెప్పారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించడం అవసరం అన్నారు.

# టర్కీలో మళ్లీ మరోసారి రెండు భారీ భూకంపాలు



**అంటక్యా (టర్కీ):** అసలే భారీ భూకంపంతో అల్లాడుతున్న టర్కీలో మళ్లీ మరోసారి రెండు భారీ భూకంపాలు సంభవించాయి. సోమవారం రాత్రి టర్కీలోని హటే ప్రావిన్స్‌లోని అంటక్యాలో భూకంపం సంభవించిందితాజా భూకంపం తీవ్రత రిక్టర్ స్కేలుపై 6.4 గా నమోదైందని శాస్త్రవేత్తలు చెప్పారు. ఈ భారీ భూకంపంప్రభావం వల్ల ముగ్గురు వ్యక్తులు మరణించగా, మరో 213 మందికి పైగా గాయపడ్డారని టర్కీ అంతర్గత మంత్రి సులేమాన్ సోయ్లును చెప్పారు.గత పక్షం రోజుల క్రితం టర్కీలో సంభవించిన వినాశకరమైన భూకంపం తర్వాత భవనాల శిథిలాల కింద బాధితుల ప్రాణాలను రక్షించడానికి టర్కీ ప్రభుత్వం రెండు ప్రావిన్స్‌లలో పెద్ద రెస్క్యూ, సెర్చ్ ఆపరేషన్‌లో నిమగ్నమై ఉంది. మరో వైపు సోమవారం టర్కీ-సిరియా సరిహద్దు ప్రాంతంలో మరో రెండు భూకంపాలు సంభవించాయని యూరోపియన్-మెడిటరేనియన్ సీస్మోలాజికల్ సెంటర్ వెల్లడించింది. దక్షిణ టర్కీలో సోమవారం సంభవించిన రెండు తాజా భూకంపాలపై యునైటెడ్ స్టేట్స్ తీవ్ర ఆందోళన చెందుతోందని జాతీయ భద్రతా సలహాదారు జేక్ సుల్లివన్ చెప్పారు. టర్కీకి పూర్తి మద్దతు ఇస్తామని ఆయన పేర్కొన్నారు.

# సచివాలయ సేవలు పెండింగ్ ఉండరాదు



**విజయనగరం:** సచివాలయాల ద్వారా అందించవలసిన సేవలు పెండింగ్ ఉంటే సహించేదిలేదని జిల్లా కలెక్టర్ సూర్య కుమారి తెలిపారు. మంగళవారం బొబ్బాది పేట వార్డ్ సచివాలయాన్ని మున్సిపల్ కమిషనర్ శ్రీ రాములు నాయుడు తో కలసి ఆకశ్మిక తనిఖీ చేశారు. బి.ఎల్.ఓ తో మాట్లాడి వార్డ్ లో ఎంత మంది ఓటర్లు ఉన్నారు, ఎంత మంది మరణించిన వారున్నారు, ఎంతమంది ఆధార్ అనుసంధానం జరిగిందనే వివరాలను అడిగారు. 40 శాతం వెరిఫికేషన్ జరిగినట్లు గుర్తించి ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా పోలీస్ తో మాట్లాడుతూ సఖి సమావేశాల వివరాలను, సమావేశాల కు వచ్చే స్పందన పై ఆరా తీశారు. సంబంధిత రికార్డును తనిఖీ చేశారు. పలు సేవల కోసం అందిన దరఖాస్తుల వివరాలను, ఎన్ని పెండింగ్ ఉన్నాయి, ఎందుకు పెండింగ్ ఉన్నాయి అని అడిగారు. మ్యుటేషన్స్, సివిల్ సప్లై దరఖాస్తులు పెండింగ్ ఉండడం గుర్తించి పెండింగ్ లేకుండా వెంట వెంటనే పరిష్కరించాలన్నారు. ఓ డి పై వెళితే హాజరు పట్టీ లో రాయాలని, ఎక్కడ పని చేసిన సచివాలయ విధులను పెండింగ్ లేకుండా చూడాలని ఆదేశించారు.

# కళ్యాణ పోతురాజు హుండీ లెక్కింపు పూర్తి



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** చీమలపాడు పంచాయతీ కళ్యాణ లోవ లో వెంచేసి ఉన్న కళ్యాణ లోవ పోతురాజుబాబు, పెద్దింటమ్మ వారి జాతర ఉత్సవాలు సోమవారం తో ముగిసాయి. ఈ నేపథ్యంలో సోమవారం దేవాదాయ ధర్మదాయ శాఖ అధికారులు ఆధ్వర్యంలో, పోలీస్ అధికారులు సమక్షంలో లో హుండీ లెక్కంపు జరిగింది.

స్వామి వారి ప్రత్యేక దర్శనం టిక్కెట్లు ద్వారా 1,86,080 ఒక లక్ష ఏనభై ఆరు వేల ఏనాభై రూపాయలు దర్శనం ద్వారా 65150,వేలు కేశఖండన టికెట్ల ద్వారా ఆదాయం 54975, వేలు .కొబ్బరి ము క్కలు తలనీలాలు వేలం పాట ద్వారా వచ్చిన ఆదాయం 2,25,500.రెండు లక్షల ఇరవై ఐదు వేల ఐదు వందల రూపాయలు హుండీల ద్వారా వచ్చిన ఆదాయం,745472 రూపాయలు పులిహోర ప్రసాదం అమ్మకం ద్వారా 107910,లడ్డు,ప్రసాదం అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయం 75015, మొత్తం ఆదాయం 1460102 మొత్తం ఆదాయం. (అక్షరములా14 లక్షల 60 వేల 102 రూపాయలు) వచ్చిందని ఆలయం ఈఓ బివివిఎస్ మురళి కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలు చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ గౌరి, కొత్తకోట సబ్ ఇన్స్పెక్టర్ విభూష రావు పాల్గొన్నారు.

# స్థానిక మార్కెట్ అభివృద్ధి పథకాలపై దృష్టిసారించాలి



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** చేపల తలసరి స్థానిక వినియోగాన్ని పెంచడం ద్వారా మత్స్యకారులు, ఆక్వా రైతులకు సుస్థిర ఆదాయం లభించేలా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త విధానాలు, పథకాల అమలుకు సమన్వయ శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ డా. కృతికా శుక్లా అధ్యక్షతన మత్స్య శాఖ కార్యకలాపాలపై సమీక్షా సమావేశం జరిగింది. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, వివిధ శాఖల అధికారులు హాజరైన ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ చేపలు, రొయ్యలు, ఆక్వా ఉత్పత్తులకు స్థానిక మార్కెట్‌ను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల ద్వారా లబ్ధి పొందేందుకు లబ్ధిదారులను గుర్తించాలని సూచించారు. గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. స్వయం సహాయక సంఘాలు, మత్స్యకార సహకార సంఘాల సభ్యులు తదితరులకు పథకాల ప్రయోజనాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. మినీ ఫిష్ రిటైల్ అవుట్‌లెట్లు (యూనిట్ వ్యయం రూ. 1.75 లక్షలు), ఫిష్ ఆంధ్ర డెయిలీ (యూనిట్ వ్యయం రూ. 10 లక్షలు), ఫిష్ ఆంధ్ర సూపర్ (రూ. 20 లక్షల యూనిట్ వ్యయం) తదితరాలపై అవగాహన పెంపొందించి, లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. యూనిట్ వ్యయంపై జనరల్ కేటగిరీ లబ్ధిదారులకు 40 శాతంబీ ఎస్సీ, ఎస్టీ, మహిళలకు 60 శాతం రాయితీ లభిస్తుందని వివరించారు. లబ్ధిదారులకు అందుబాటులో ఉండే రుణ అవకాశాలనూ వివరించాలని సూచించారు. ఈ మొత్తం ప్రక్రియలో సచివాలయ స్థాయిలోని గ్రామ మత్స్య సహాయకులును కూడా భాగస్వాములను చేయాలన్నారు. డీఆర్‌డీఏ, మెప్మాలకు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునేందుకు క్షేత్రస్థాయి అధికారులు కృషిచేయాలన్నారు. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన (పీఎంఎంఎస్‌వై) కింద అమలవుతున్న కార్యక్రమాల పురోగతికి కూడా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కృతికా శుక్లా ఆదేశించారు. సమావేశంలో జిల్లా మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కె.శ్రావణి కుమారి, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీరమణి, మెప్మా పీడీ బి.ప్రియంవద, డీపీవో ఆర్. విక్టర్, కాకినాడ నగరపాలక సంస్థ అద నపు కమిషనర్ సీహెచ్ నాగనరసిం హారావు, ఎల్‌డీఎం సీహెచ్ఎస్‌వీ ప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

# హౌసింగ్, డీఆర్డీఏ, మెప్మా కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్, గ్రామీణ నీటి సరఫరా, పీఆర్ ఇంజనీరింగ్ అధికారులు, మునిసిపాలిటీల కమిషనర్లతో సమీక్ష : కలెక్టర్



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో అర్బన్ హౌసింగ్ నిర్మాణాలపై మంగళవారం సాయంత్రం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా.. హౌసింగ్, డీఆర్డీఏ, మెప్మా, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్, గ్రామీణ నీటి సరఫరా, పీఆర్ ఇంజనీరింగ్ అధికారులు, మునిసిపాలిటీల కమిషనర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు కృతికా శుక్లా మాట్లాడుతూ నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టణ లబ్ధిదారులకు కేటాయించిన గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. పట్టణ లేఔట్లలో గృహాలు నిర్మిస్తున్న కాంట్రాక్టర్లతో ఎంవోయూ చేసుకున్న నేపథ్యంలో లక్ష్యాలకు అనుగుణంగా కాంట్రాక్టర్లు పనులు పూర్తిచేసేలా చూడాలని అధికారులకు కలెక్టరు ఆదేశించారు. ఎంవోయూ పూర్తిచేసిన లబ్ధిదారులకు.. డీఆర్డీఏ, మెప్మా సంస్థల ద్వారా ఎస్.హెచ్.జీ మహిళలకు రుణాలు వెంటనే మంజూరు చేయాలన్నారు. స్టేజ్ కన్వర్షన్ త్వరితగతిన జరిగేలా క్షేత్రస్థాయి ఇంజనీరింగ్ అధికారులు కృషిచేయాలన్నారు. హౌసింగ్, మున్సిపాలిటీ ఇతర శాఖల ఇంజనీరింగ్ అధికారులు.. కాంట్రాక్టర్లతో సమన్వయం చేసుకుంటూ ముమ్మరంగా గృహ నిర్మాణాలు చేపట్టాలని కలెక్టరు తెలిపారు. పనులు పూర్తయిన ఇళ్లకు వెంటనే మంచినీరు, విద్యుత్ సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ తెలిపారు. కాకినాడ పట్టణ లబ్ధిదారులకు కేటాయించిన కొమరగిరి లేఅవుట్, వివిధ మున్సిపాలిటీలలో ఇళ్ల నిర్మాణాల పురోగతిని కాంట్రాక్టర్ల వారిగా అధికారులతో కలెక్టరు ఈ సందర్భంగా సమీక్షించారు. ఇప్పటికే పూర్తయిన నిర్మాణాలు, ప్రస్తుతం వివిధ దశల్లో ఉన్న గృహ నిర్మాణాలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో హౌసింగ్ పీడీ బి.సుధాకర్ పట్నాయక్, డీఆర్డీఏ పీడీ కె.శ్రీరమణి, కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ కె.రమేష్, అదనపు కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు, మెప్మా పీడీ బి.ప్రియంవదబీ పీఆర్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈలుబీ కాకినాడ, పెద్దాపురం డీఎల్డీవోలు పి.నారాయణమూర్తి, కెఎస్వీ ప్రసాద్రావు, మున్సిపాలిటీల కమిషనర్లు, కాంట్రాక్టర్లు తదితరులు హాజరయ్యారు.

## తెలుగు తల్లి విగ్రహం వద్ద
# “ అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవ వేడుకలు”



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక సిద్దార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చ రల్ అసోసియేషన్ అధ్యక్షులుబల్లా నాగభూషణము అధ్వర్యము లో మంగళవారం స్థానిక వన్ వే ట్రాఫిక్ జంక్షన్లో గల తెలుగు తల్లి విగ్రహం వద్ద “ అంతర్జాతీయ మాతృ భాషాదినోత్సవ వేడుకలను ఘనముగ, నిర్వహించారు.. కార్యక్రమంలో తెలుగు తల్లి విగ్రహానికి బల్లా నాగభూష ణము పూలమాల వేసిఘన నీరాజనాలు అర్పించారు.ఈ సందర్భం గా బల్లా నాగభూష ణము మాట్లాడుతూ మన “ తెలుగు భాష “ ను రక్షించు కోవలసిన భాద్యత మన తెలుగు వారందరిపైన ఉందని అన్నారు..

“ దేశ భాషలందు తెలుగు లెస్స అన్న “ శ్రీకృష్ణ దేవరాయల వారు తన ఆముక్త మాల్యద “

అన్న కావ్య రచన లో వ్రాసి తెలుగు భాష ఔన్నత్యంను ఆనాడే చాటి చెప్పారని అన్నారు.ముఖ్యముగ తెలుగు భాష గొప్పతనాన్ని ఎందరో మహానుభావులు తమ రచన

ల ద్వారా ప్రజ్వలింప చేసారని అన్నారు.తెలుగు భాష తియ్యదనం తెలుగు జాతి మనుగడను యువత అలవరచు కోవాలని అన్నారు.

ఈ సందర్భంగా మిఠాయిలు పంచి పెట్టారు.

ఈ కార్యక్రమం లో సంస్థ ఉపాధ్యక్షుడు వినకోట నీలేశ్ గుప్తా,కార్యదర్శి ఉజ్జి సత్యనారాయణ,కార్యవర్గ సభ్యులు రొబ్బి మల్లేశ్వర రావు,పట్నాల కృష్ణ మోహన్, పిరాట్ల నరసింహ మూర్తి తదితరులు పాల్గొన్నారు

# ప్రతిపక్ష నేతలు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేకే పార్టీ ఆఫీసులపై దాడులు



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** కాకినాడ జిల్లా కాకినాడ, 21: తెలుగుదేశం పార్టీ కాకినాడ పార్లమెంట్ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ గన్నవరం తెలుగుదేశం పార్టీ ఆఫీసుపై సైకో జగన్ రెడ్డి అనుచర గణం చేసిన అరాచకం రాష్ట్ర ప్రజలే కాకుండా యావత్ దేశ ప్రజలు ఆంధ్రప్రదేశ్ లో ఇంత అరాచక పాలన సాగుతోందని తెలుసుకున్నారని తమ పార్టీ ఆఫీసుపై దాడి చేసి దాడిలో గాయపడిన టిడిపి నాయకులు కార్యకర్తలపై వైసీపీ పోలీసులు కేసులు పెట్టడం జగన్ రెడ్డి నిరంకుశ పాలనకు నిదర్శనం తెలుగుదేశం పార్టీ లో పుట్టి పెరిగి అదే పార్టీ ఆఫీసు లో అధికారం చలాయించిన వల్లభనేని వంశీ అదే పార్టీ ఆఫీసుపై దాడి చేయించడం తల్లి పాలు తాగి రొమ్ము రొమ్ము గుద్దడం అని పార్టీ ఆఫీసుపై వంశీ దాడి చేశారు అనడానికి పోలీసులే ప్రదాన సాక్షం సైకోలు రాక్షసులు వైసీపీ పార్టీ లోనే ఉన్నారని గన్నవరం లో జరిగిన ఘటనపై అసలు మనం ప్రజా పాలనలో ఉన్నామ రాక్షస పాలనలో ఉన్నమా అనే అనుమానం ప్రతి ఒక్కరికీ కలుగుతుందని టిడిపి పార్టీ ఆఫీసుపై జరిగిన దాడి ప్రతి ఒక్కరూ ఖండించాలని వైసీపీ నాయకులు ప్రతిపక్షాలపై దాడులు చేస్తుంటే ప్రజలు వెంటనే స్పందిస్తున్నారు తప్ప పోలీసులు అంతా అయిపోయిన తర్వాత రావడం జగన్ రెడ్డి పాలనకు నిదర్శనం అని ఇప్పటికైనా రాష్ట్ర డిజిపి స్పందించి జరిగిన దాడిని నిష్పక్షపాతంగా విచారణ చేసి దాడి చేయించిన వారిని చేసిన వారిని కఠినంగా శిక్షించాలని నవీన్ డిమాండ్ చేశారు.

# నేటి నుంచి జరగనున్న ఇంటక్ జాతీయ ప్లీనరీ సమావేశం



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** ఢిల్లీలో బుధవారం నుంచి జరగనున్న ఇంటక్ జాతీయ ప్లీనరీ సమావేశాలకు స్టీల్ ప్లాంట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ నేతృత్వంలో నాయకులు మంగళవారం తరలివెళ్లారు. ఈ సమావేశంలో ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా కేంద్ర ప్రభుత్వంపై తీసుకురావాల్సిన ఒత్తిడి పై ప్రణాళిక రూపొందిస్తామన్నారు .అదేవిధంగా కార్మికుల వేతన సవరణ, నిర్వాసితులకు ఉపాధి వంటి విషయాలపై చర్చ జరగనుంది ఈ సందర్భంగా రాజశేఖర్ తెలిపారు. ఢిల్లీ వెళ్లిన వారిలో నీరుకొండ రామచంద్రరావు, కారు రమణ, గొందేసి ప్రభాకర్ రెడ్డి, sa నాయుడు, bmk నాయక్, మొల్లి ఈశ్వరరావు, కొమ్ము ప్రసాద్, గోపిశెట్టి వెంకటరావు, గంటా కమారాజు, ch. సూదర్శనం, ss. రెడ్డి , భూలోక, రాథోడ్, m రాజారావు, గంగవరం గోపి ఉన్నారు.

# ఎం.ఎల్.సి ఎన్నికల ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బీజేపి నాయకులు



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** గాజువాక నియోజకవర్గం శ్రామికనగర్,కుంచమాంబకోలనీ ప్రాంతాల్లో నియోజకవర్గ కోఆర్డినేటర్ కరణంరెడ్డి నరసింగరావు జిల్లా ఉపాధ్యక్షుడు దేనంకొండ కృష్ణంరాజు తదితరులు పలువురు పట్టభద్రులను కలసి వారి మొదటి ప్రాధాన్య ఓటుని జనసేన బలపరిచిన బీజేపి ఎంఎల్సి అభ్యర్థి పీవీఎన్ మాధవ్ కి వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోసూరు. తాతారావు,ప్లీడర్ ఈశ్వరరావు, సోమశేఖర్ , నాగేశ్వరరావు , ప్రసాద్ శర్మ, కట్టా. పద్మ, ఆది.సత్తిబాబు,రంజిత్,రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ప్రశాంతగా,సజావుగా జరపాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** శాసన మండలి ఎన్నికలు ప్రశాంతంగా,సజావుగా జరుగుటకు కృషి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకటరావు అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యలయ సమావేశం మందిరంలో పోలింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలింగ్ కు ముందుగానే పోలింగ్ అధికారులు పోలింగ్ స్టేషన్స్ సందర్శించాలన్నారు. పోలింగ్ స్టేషన్స్ కు వెళ్లే మార్గమును ముందుగానే నిర్ణయించుకోవాలని తెలిపారు.బ్యాలెట్ బాక్స్, పోలింగ్ సామాగ్రిని పోలింగ్ స్టేషన్స్ కి తరలించే ముందు ఒకటికి రెండు సార్లు తనిఖీ చేసుకోవాలన్నారు. బూత్ లెవెల్ అధికారులు, ఇతర సిబ్బంది పోలింగ్ స్టేషన్ లో బాధ్యతారహితంగా ఉంటే వారిపై చర్యలు తీసుకొనేవిధంగా పోలింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని ఆయన తెలిపారు. పోలింగ్ సమయంలో ఏవిధమైన అల్లర్లు, అడ్డంకులు జరిగినా వెంటనే అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల నోడల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నీతి ఆయోగ్ సీఈవోగా తెలుగు అధికారి!



నీతి ఆయోగ్ కొత్త సీఈవోగా తెలుగు అధికారి బీవీఆర్ సుబ్రహ్మణ్యం నియమితులయ్యారు. పరమేశ్వరన్ అయ్యర్ స్థానంలో ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు. ప్రపంచ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా అయ్యర్ వెళ్లనున్నారు. నీతి ఆయోగ్ సీఈవోగా రెండేళ్లు లేదా తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు సుబ్రహ్మణ్యం కొనసాగుతారు.

బీవీఆర్ సుబ్రహ్మణ్యం పూర్తి పేరు భమిడిపాటి వెంకట రామసుబ్రహ్మణ్యం. ఈయన తండ్రిది ఒడిశాలోని గుణుపురం కాగా, తల్లి ఆంధ్రప్రదేశ్ లోని కాకినాడకు చెందినవారు. విశాఖపట్నం, చెన్నై, హైదరాబాద్, ఢిల్లీలో చదువుకున్నారు. ఢిల్లీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో మెకానికల్ బ్రాంచ్ లో బీటెక్ చేశారు. లండన్ బిజినెస్ స్కూల్ నుంచి ఎంబీఏ పట్టా కూడా పొందారు.

బీవీఆర్ సుబ్రహ్మణ్యం 1987 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. 2004-2008, 2012-2015 మధ్య ప్రధానమంత్రులు మన్మోహన్ సింగ్, నరేంద్ర మోదీ హయాంలో కేంద్ర వాణిజ్య శాఖ కార్యదర్శిగా పనిచేశారు. జమ్మూకశ్మీర్ ప్రధాన కార్యదర్శిగా, ప్రధానమంత్రి కార్యాలయంలో డైరెక్టర్ గా, జాయింట్ సెక్రటరీగా విధులు నిర్వర్తించారు. లాల్‌బహదూర్‌శాస్త్రి ఐఏఎస్ అకాడమీకి డిప్యూటీ డైరెక్టర్‌గా కూడా సేవలందించారు.

# బొమ్మ చూపించిన బొమ్మై: తెలుగు ఐఏఎస్ రోహిణి సింధూరిపై బదిలీ వేటు- ఏడేళ్లల్లో ఆరు ట్రాన్స్‌ఫర్లు



**బెంగళూరు:** విధి నిర్వహణలో ముక్కుసూటిగా వ్యవహరిస్తారంటూ గుర్తింపు పొందిన కర్ణాటక కేడర్‌కు చెందిన తెలుగు ఐఏఎస్ అధికారిణి రోహిణి సింధూరిపై మరోసారి బదిలీ వేటు పడింది. ఇదివరకు మైసూరు జిల్లా కలెక్టర్‌గా ఉన్న సమయంలో తోటి ఐఏఎస్ అధికారిణి, సిటీ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శిల్పా నాగ్‌తో వివాదం గతంలో పెద్ద ఎత్తున చర్చనీయాంశమైంది. ఇప్పుడు ఐపీఎస్ అధికారిణి డీ రూప ముద్గిల్ తో వివాదం ముదిరింది. ఇద్దరిపైనా బదిలీ వేటు పడింది.

కొత్త వివాదంలో.. 2009 బ్యాచ్.. కర్ణాటక కేడర్‌కు చెందిన రోహిణి సింధూరి తెలుగు అధికారిణి. మొదట్లో తుమకూరు జిల్లా అసిస్టెంట్ కలెక్టర్‌గా, మండ్య జిల్లా పరిషత్ సీఈఓగా పనిచేశారు. అనంతరం హసన్, మైసూరు జిల్లాల కలెక్టర్‌గా ఉన్నారు. మైసూరులో ఉన్నప్పుడే వివాదాలు చుట్టుముట్టాయి. 2017లో ఆమె హసన్ జిల్లా కలెక్టర్‌గా నియమితులు అయ్యారు. 2018న ఆమెను కేఎస్ఐడీసీ మేనేజింగ్ డైరెక్టర్‌గా, 2019లో సిల్క్ బోర్డ్ కమిషనర్‌గా బదిలీ అయ్యారు.

దేవాదాయ శాఖ నుంచి.. 2020లో మైసూరు జిల్లా కలెక్టర్‌గా ట్రాన్స్‌ఫర్ అయ్యారు. ఎక్కువ రోజులు అక్కడ కొనసాగలేకపోయారు. శిల్పా నాగ్ తో తలెత్తిన వివాదం నేపథ్యంలో 2021లో బదిలీని ఎదుర్కొన్నారు. దేవాదాయ శాఖ కమిషనర్ గా బదిలీ అయ్యారు. ఇప్పుడు అక్కడి నుంచి కూడా స్థాన చలనం ఏర్పడిందామెకు. ఐపీఎస్ అధికారిణి డీ రూపతో వివాదాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం రోహిణి సింధూరిపై బదిలీ వేటు వేసింది. పోస్టింగ్ ఇవ్వలేదు.

రూప, ఆమె భర్త కూడా ట్రాన్స్ ఫర్.. ఐపీఎస్ అధికారిణి డీ రూపను కూడా కర్ణాటక ప్రభుత్వం బదిలీ చేసింది. కర్ణాటక రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ గా ఉన్న డీ రూపను ఆ హోదా నుంచి తప్పించింది. ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు. ఈ క్రమంలో డీ రూప భర్త, ఐఏఎస్ అధికారి మునీశ్ మౌద్గిల్ ను కూడా బదిలీ చేసింది బసవరాజ్ బొమ్మై ప్రభుత్వం. సర్వే సెటిల్ మెంట్స్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ కమిషనర్ గా ఉన్నమునీశ్ ను డిపార్ట్ మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ కు పంపించింది.

అయిదుమంది బదిలీ.. మొత్తంగా అయిదు మంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ కర్ణాటక డిపార్ట్ మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ అండర్ సెక్రెటరీ జేమ్స్ తారకన్ కొద్దిసేపటి కిందటే ఉత్తర్వులు జారీ చేశారు. డిపార్ట్ మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ ముఖ్య కార్యదర్శి డాక్టర్ శ్రీవత్స కృష్ణ బదిలీ అయ్యారు. ఈ స్థానంలో మునీశ్ మౌద్గిల్ నియమితులయ్యారు.

రోహిణి సింధూరి స్థానంలో.. దేవాదాయ శాఖ కమిషనర్ గా ఉన్న రోహిణి సింధూరిపై బదిలీ వేటు వేసిన ప్రభుత్వం ఆమెకు పోస్టింగ్ ఇవ్వలేదు. ఆ స్థానంలో డిపార్ట్ మెంట్ ఆఫ్ స్కిల్ డెవలప్ మెంట్, ఎంటర్‌ప్రెన్యూర్ షిప్ అండ్ లైవ్లీ హుడ్ సంయుక్త కార్యదర్శి హెచ్ బసవరాజేంద్రను నియమించింది. డిపార్ట్ మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ అదనను డైరెక్టర్ సీఎస్ శ్రీధరను అదే శాఖ కమిషనర్ బదిలీ చేసింది.

డీ రూప స్థానంలో.. హస్తకళల అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ గా ఉన్న డీ రూపను బదిలీ చేసిన ప్రభుత్వం ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు. ఆమె స్థానంలో ప్రస్తుతం వెయిటింగ్ లో ఉన్న డీ భారతిని నియమించింది. వెయిటింగ్ లో ఉన్న మరో ఐఏఎస్ అధికారి హెచ్ వీ దర్శన్ ను తుమకూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా అపాయింట్ చేసింది. ప్రస్తుతం ఆ స్థానంలో ఉన్న యోగానంద్ ను బదిలీ చేసింది.

సీరియస్ గా.. రోహిణి సింధూరి-డీ రూప మౌద్గిల్ వ్యవహారాన్ని ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై సారథ్యంలోని ప్రభుత్వం తీవ్రంగా పరిగణనలోకి తీసుకుంది. ఇద్దరూ పరస్పరం ఆరోపణలు చేసుకుంటూ.. లోపాలను బయటపెట్టుకుంటోన్న నేపథ్యంలో.. అసలే ఎన్నికల ప్రచార హడావుడిలో ఉన్న ప్రభుత్వ పెద్దలకు ఇది మరింత ఇబ్బందికరంగా పరిణమించింది. ఇద్దరినీ బదిలీ వేటు వేసింది. డీ రూప తనపై చేసిన ఆరోపణలను రోహిణి సింధూరి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వందిత శర్మ దృష్టికి తీసుకెళ్లిన మరునటి రోజే ఆ బదిలీలు జరిగాయి.

# స్పందన, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై నేడు వర్క్ షాపు

**విజయనగరం:** ప్రజావినతుల కార్యక్రమం స్పందన, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన అంశాలపై విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల జిల్లా, మండల స్థాయి అధికారులకు బుధవారం కలెక్టర్ కార్యాలయంలో ఒక ఓరియంటేషన్ వర్క్ షాపు నిర్వహిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ.సూర్యకుమారి తెలిపారు. స్పందనలో వచ్చే వినతుల ఆయా అర్జీదారులు సంతృప్తిచెందేలా ఎలా పరిష్కరించాలి వంటి అంశాలపై రాష్ట్ర స్థాయి అధికారులు అవగాహన కల్పిస్తారని కలెక్టర్ తెలిపారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల ప్రాధాన్యత వాటిని సాధించే విధానంపై కూడా అవగాహన కలిగిస్తారని పేర్కొన్నారు. ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ వర్క్ షాపులో ప్రణాళిక, పురపాలక, విద్యా, మహిళాశిశు సంక్షేమం, వైద్య ఆరోగ్యశాఖ, గ్రామ వార్డు సచివాలయ శాఖల రాష్ట్ర స్థాయి అధికారులు పాల్గొంటారని తెలిపారు. జిల్లా స్థాయి అధికారులు, మండలస్థాయిలోని తహశీల్దార్‌లు, ఎంపిడిఓలు ఈ ఒకరోజు వర్క్ షాపులో పాల్గొంటారని పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో జరుగుతుందన్నారు.

# ఐదుగురు సభ్యులతోర్యాగింగ్ కమిటీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక రింగ్ రోడ్ లోనున్న హిమశేఖర్ డిగ్రీకళాశాలలో మంగళవారం అనకాపల్లి పోలీసులు ర్యాగింగ్ మహమ్మారిపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనకాపల్లి ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు విద్యార్థులకు ర్యాగింగ్ వల్ల సమాజంలోజరుగుతున్న అనర్థాలను. పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రుల ఆవేదనను ఈ సందర్భంగా వివరించారు. విద్యార్థులు సక్రమంగా విద్యను అభ్యసించాలి అని ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం తగదని అన్నారు.కార్యక్రమంలో కళాశాల విద్యార్థులతో యాంటీ ర్యాగింగ్ కమిటీని ఏర్పాటు చేశారు.

ఆ కమిటీ లో కళాశాల యాజమాన్యం నుండి పురుషులు విభాగం నుండి ఒకరిని మహిళ విభాగం నుండి ఒకరిని సీనియర్ జూనియర్ విద్యార్థులను ఇరువురిని ఒక కానిస్టేబుల్ ని సభ్యులుగా ఒక కమిటీని ఏర్పాటు చేశారు

దీనితో పాటు గా ఒక పిర్యాదుల పెట్టె ను ఏర్పాటు చేసినట్టు పోలీసులు తెలిపారు. అందులో ఎవరికైనా ఏదైనా సమస్య ఉంటే అందులో ఒక పేపర్ పై రాసి వెయ్యాలి ఆ పిర్యాదు ల పెట్టెను వారానికి ఒక సారి ఓపెన్ చేసి ఈ కమిటీ పరిశీలిస్తుంది. కార్యక్రమంలో అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ అధికారులు , కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వైజాగ్ ఎంపీగా మాజీ జేడీ లక్ష్మీనారాయణ పోటీపై మరో ట్విస్ట్..!



వచ్చే ఏడాది జరిగే సార్వత్రిక ఎన్నికల్లో విశాఖ ఎంపీ సీటులో పోటీ ఉత్కంఠ రేపుతోంది. హాట్ సీటుగా భావిస్తున్న ఈ ఎంపీ నియోజకవర్గంలో పోటీకి ఇప్పటి నుంచే పలువురు నేతలు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన సీబీఐ మాజీ జేడీ వీవీ లక్ష్మీనారాయణ మరోసారి పోటీకి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అయితే ఏ పార్టీ నుంచి పోటీ చేయాలనే దానిపై ఆయనకు స్పష్టత కరవైంది. దీంతో ఆయన ఇదే అంశంపై రోజుకో వ్యాఖ్య చేస్తూ తన గందరగోళాన్ని బయటపెట్టుకుంటున్నారు.

విశాఖ ఎంపీ సీటులో మరోసారి పోటీపై ఇవాళ మరోసారి సీబీఐ మాజీ జేడీ వీవీ లక్ష్మీనారాయణ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన అభిప్రాయాలకు దగ్గరగా ఉండే పార్టీ నుంచి పోటీ చేసేందుకు ఆలోచిస్తున్నట్లు ఆయన తెలిపారు. అలా కుదరకపోతే మాత్రం స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగుతానంటూ వీవీ లక్ష్మీనారాయణ సంకేతాలు ఇచ్చారు. అంటే ఇప్పటివరకూ తన పోటీపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని ఆయన చెప్పకనే చెప్పారు. గత ఎన్నికల్లో జనసేన అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన ఈ సీబీఐ మాజీ జేడీ.. మరోసారి అదే పార్టీ నుంచి బరిలోకి దిగేందుకు ప్రయత్నిస్తున్నా జనసేనతో టీడీపీ పొత్తు వార్తలు అడ్డంకిగా మారాయి.

గతంలోనే జనసేన పార్టీ నుంచి పోటీ చేసి ఓడిపోయాక ఆ పార్టీకి దూరంగా ఉంటున్న సీబీఐ మాజీ జేడీకి విశాఖలో పరిస్థితులు అంత అనుకూలంగా కనిపించడం లేదు. దీనికి ప్రధాన కారణం జనసేనతో టీడీపీ పొత్తు వార్తలతో పాటు టీడీపీ అభ్యర్థిగా మరోసారి బాలకృష్ణ అల్లుడు శ్రీ భరత్ పోటీ చేసేందుకు సిద్ధమవుతుండటమే. దీంతో శ్రీభరత్ ను కాదని లక్ష్మీనారాయణకు మద్దతిచ్చేందుకు టీడీపీ కానీ, జనసేన కానీ సిద్ధంగా లేవు. ఈ నేపథ్యంలో ఈ మధ్య వైఎస్ జగన్ పైనా ప్రశంసలు కురిపిస్తున్న లక్ష్మీనారాయణ.. వైసీపీ తరపున టికెట్ లభిస్తుందేమో అన్న ఆశల్లో కూడా ఉన్నట్లు కనిపిస్తోంది. కానీ వైసీపీ మాత్రం గతంలో జగన్ పై సీబీఐ కేసుల నమోదులో కీలక పాత్ర పోషించిన ఆయనపై ఆసక్తి చూపడం లేదు.

# కులవృత్తిదారులకు ఆర్థిక వనరులు కల్పిస్తున్నాం



**కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం జిల్లా పరిధిలో ఉన్న తెలుకుల కుల బంధువులలో కులవృత్తి చేసుకోవడానికి ముందుకు వచ్చే వారందరికీ ఆర్థిక వనరులను కల్పిస్తున్నామని విశాఖ నగర మాజీ డిప్యూటీ మేయర్ మరియు అఖిల గాండ్ల తెలుకుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దాడి సత్యనారాయణ స్పష్టం చేశారు మంగళవారం పద్మనాభ మండలం ఇసుకల పాలెం లో తెలుకుల కులవృత్తి అయిన నల్ల నువ్వుల నుండి తెల్ల నువ్వుల పప్పు తయారీ మరియు నువ్వుల పప్పు నుండి నువ్వుల నూనె తయారు చేసే యూనిట్ను సత్యనారాయణ ప్రారంభించారు ఈ సందర్భంగా జరిగిన తెలుకుల కుటుంబాల సమావేశంలో ఆయన మాట్లాడారు కనుమరుగవుతున్న కులవృత్తిని తిరిగి పూర్వవైభవాన్ని తీసుకొని వచ్చి కుల వృత్తిదారు లు ఆర్థికంగా అభివృద్ధి చెందేలాగా కృషి చేస్తున్నామన్నారు అందుకుగాను పీఎంఈజీపి పథకము ద్వారా పది లక్షల రూపాయల నుండి పాతిక లక్షల రూపాయల వరకు బ్యాంకు లోన్ మంజూరు చేస్తున్నామన్నారు ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కల్లేపల్లి కూర్మనాద్ మిషనరీ మోటార్లను స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు కార్యక్రమంలో సిటీ సంఘం ప్రధాన కార్యదర్శి జామీ అప్పలరాజు పద్మనాభం మండలం ప్రధాన కార్యదర్శి అలమండ అప్పారావులు పాల్గొన్నారు.

# అగ్నిపథ్ నియామకంలో మార్పు.. ఇక నుంచి వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు..!



గత ఏడాది కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం త్రివిధ దళాల్లో సైనికుల నియామకం కోసం అగ్నిపథ్ పథకాన్ని తీసుకొచ్చింది. అగ్నిపథ్ పథకం కింద రిక్రూట్‌మెంట్ నిబంధనలలో ప్రభుత్వం ఇప్పుడు ఒక మార్పు చేసింది. అగ్నిపథ్ రిక్రూట్‌మెంట్ ప్రక్రియలో పాల్గొనేందుకు ఆర్మీ అర్హత ప్రమాణాలను కూడా పెంచింది. అగ్నిపథ్ పథకానికి ఐటీఐ-పాలిటెక్నిక్ ఉత్తీర్ణులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది.

ప్రీ-స్కిల్డ్ యువత కూడా అగ్నిపత్ రిక్రూట్‌మెంట్‌లో పాల్గొనవచ్చని పేర్కొంది. ఐటీఐ- పాలిటెక్నిక్ పాసైన వారు టెక్నికల్ బ్రాంచ్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొంది. దీనివల్ల ప్రీ-స్కిల్డ్ యువతకు ప్రత్యేక ప్రోత్సాహం లభిస్తుందని వివరించింది. అంతేకాదు శిక్షణ సమయాన్ని కూడా తగ్గిస్తుంది. ఈ పెద్ద మార్పు తర్వాత, ఇప్పుడు మరింత మంది యువ అభ్యర్థులు పథకంలో చేరడానికి అవకాశం ఉంది.

గత ఫిబ్రవరి 16 నుంచి అగ్నిపత్ పథకం కింద, ఇండియన్ ఆర్మీలో అగ్నివీర్ల రిక్రూట్‌మెంట్ కోసం రిజిస్ట్రేషన్ ప్రారంభమైంది. అగ్నిపథ్ రిక్రూట్‌మెంట్ సంవత్సరం 2023-24 కోసం అవివాహిత పురుష అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ joinindianarmy.nic.inని సందర్శించడం ద్వారా ఆన్‌లైన్ మోడ్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ 15 మార్చి 2023 కాగా ఎంపిక పరీక్ష 17 ఏప్రిల్ 2023న జరుగనుంది.

రాత పరీక్ష నోటిఫికేషన్ ప్రకారం, అగ్నివీర్ జనరల్ డ్యూటీ, టెక్నికల్ క్లర్క్, స్టోర్ కీపర్, ట్రేడ్స్‌మెన్ పోస్టులను భర్తీ చేయనున్నారు. అగ్నివీర్ ఎంపిక ప్రక్రియలో ఇటీవలి మార్పుల తర్వాత, ఇప్పుడు అభ్యర్థులు ముందుగా రాత పరీక్షను క్లియర్ చేయాల్సి ఉంటుంది. ఇందులో అర్హత సాధించిన అభ్యర్థులను మాత్రమే ఫిజికల్ టెస్ట్‌కు పిలుస్తారు. ఫిబ్రవరి 16న విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం, 10వ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు అగ్నివీర్ (జనరల్ డ్యూటీ) (ఆల్ ఆర్మ్స్) కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

12వ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు అగ్నివీర్ (టెక్నికల్) (ఆల్ ఆర్మ్స్) కోసం 12వ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. కనీసం 60 శాతం మార్కులతో 12వ తరగతి ఉత్తీర్ణులైతే అగ్నివీర్ క్లర్క్ (స్టోర్ కీపర్) పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు. 8-10వ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు అగ్నివీర్ ట్రేడ్స్‌మన్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇప్పుడు ITI-పాలిటెక్నిక్ పాసైన యువత కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

# నీడని ఇచ్చిన చెట్టునే నరికేస్తారా..



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** టీడీపీ నీడలో రాజకీయంగా అభివృద్ధి చెంది ఎమ్మెల్యే గా గెలిచి అదే నీడని ఇచ్చిన చెట్టుకి నిప్పు పెట్టిన వంశీ ని ప్రజలు క్షమించరని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, జీవీఎంసీ 87 వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాథం ఆగ్రహం వ్యక్తం చేసారు.మంగళవారం గాజువాక టీడీపీ పార్టీ కార్యాలయం లో జరిగిన ముఖ్య సమావేశం లో ఆయన మాట్లాడుతూ విజయవాడ గన్నవరం లో పోలీసులు ఉండగానే టీడీపీ కార్యాలయం ముట్టడించి ధ్వంసం చేయటం, కార్లు నిప్పు పెట్టి టీడీపీ టీడీపీ నాయకుల్ని వేధించటం దారుణం అన్నారు.ప్రజలకి రక్షణ కల్పించాల్సిన పోలీసులు విధ్వంసం సృష్టిస్తున్న ఎమ్మెల్యే అనుచరులు కి అండగా నిలబడటం ఏంటని, అధికార పార్టీ అండ తో వేధింపులు కి గురి చేస్తే భవిష్యత్ లో ప్రజలు తప్పకుండ బుద్ధి చెప్తారని అన్నారు.టీడీపీ పార్టీ ఆయన్ని ఆదరిస్తే ఆ పార్టీ కార్యాలయం కి నిప్పు పెట్టించటం పై రాజకీయ భవిష్యత్ సూన్యం అవ్వటం కాయమని, పోలీసులు రాజకీయ పార్టీ కి కొమ్ము కాయటం దేశంలో ఆంధ్రప్రదేశ్ లో మాత్రమే ఉందని హెద్దేవా చేశారు. ఈ కార్యక్రమం లో గాజువాక నియోజకవర్గం సమన్వయ కర్త ప్రసాదుల శ్రీనివాస్,కార్పొరేటర్లు గంధం శ్రీనివాస్, పల్ల శ్రీనివాస్, రౌతు శ్రీనివాస్,మొల్లి ముత్యాలు, మాజీ కార్పొరేటర్ ఎండి రఫీ, గంతకోరు అప్పారావు, గోమాడ వాసు, నాగేశ్వర్రావు,పెంటయ్య, మొల్లి పేంటి రాజు, మైపల్లి గాంధీ, అప్పారావు,నమ్మి సింహాద్రి,బాలు నాయుడు,శివప్రసాద్, జగదీశ్, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వైసీపీ గూండాలకు పోలీసులు పూర్తి స్వేచ్ఛ ఇచ్చినట్లు ఉంది

**అమరావతి:** గన్నవరంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులపై దాడులు, హింసాత్మక ఘటనలపై టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు డీజీపీ కి లేఖ రాశారు. ఈ సందర్భంగా ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ టీడీపీ నేతలు దొంతు చిన్నా పట్టాభి భద్రతకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైసీపీ గూండాలకు పోలీసులు పూర్తి స్వేచ్ఛ ఇచ్చినట్లు ఉందని, వైసీపీ శ్రేణులు దాడులు చేస్తుంటే పోలీసులు మౌనంగా చూస్తున్నారని మండిపడ్డారు. గన్నవరంలోని టీడీపీ ఆఫీస్ పై వైసీపీ రౌడీలు దాడి చేసి ధ్వంసం చేశారని, అక్కడ ఉన్న పలు వాహనాలకు నిప్పు పెట్టారన్నారు. దొంతు చిన్నాకు చెందిన పలు వాహనాలకు నిప్పు పెట్టారని, పట్టాభిని కొందరు వ్యక్తులు కిడ్నాప్ చేశారని ఆరోపించారు. పట్టాభిని పోలీసులు అరెస్ట్ చేశారా?.. లేక ఎవరైనా కిడ్నాప్ చేశారా?... నిందితులను అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినట్లు ఆ లేఖలో పేర్కొన్నట్లు చంద్రబాబు తెలిపారు.కాగా గన్నవరంలో ఉద్రిక్తత కొనసాగుతోంది. దీంతో పోలీసులు 144 సెక్షన్ విధిస్తూ.. పోలీస్ యాక్ట్ 30 అమలు చేస్తున్నారు. గన్నవరంలో దాడుల నేపథ్యంలో పోలీసులు ఈ చర్యలు చేపట్టారు. టీడీపీ, వైసీపీ కార్యాలయాల దగ్గర పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. గన్నవరంలో వైసీపీ శ్రేణులు రెచ్చిపోయాయి. విధ్వంసం సృష్టించాయి. గన్నవరం టీడీపీ కార్యాలయం పై వైసీపీ గుండాలు దాడి చేశారు. కార్యాలయంలోని కంప్యూటర్లు, ఫర్నీచర్ ధ్వంసం చేశారు. అంతటితో ఆగకుండా ఆఫీస్ ఆవరణలో ఉన్న వాహనాలపై పెట్రోల్ పోసి నిప్పుపెట్టారు. కత్తులతో టీడీపీ ఫ్లెక్సీలను వైసీపీ కార్యకర్తలు చించివేశారు. ఓ కారు అద్దాలను ఇటుకలతో బద్దలు కొట్టారు. పార్టీలో కార్యాలయంలో కలియతిరుగుతూ విధ్యంసం సృష్టించారు. ఈ దాడి గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అనుచరులే చేశారని టీడీపీ నేతలు చెబుతున్నారు. పోలీసులు ఉండగానే చూస్తుండగానే వైసీపీ కార్యకర్తలు దాడికి పాల్పడ్డారని చెబుతున్నారు. ఈ విషయంపై పోలీసులను అడిగితే సమాధానం చెప్పేందుకు నిరాకరించడం గమనార్హం. టీడీపీ నేతలు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన వెంటనే పోలీసులు స్పందించి ఉంటే ఇంత ఘోరం జరిగేది కాదని టీడీపీ నేతలు అంటున్నారు. పోలీసులు అలసత్వమే కారణమని వారు ఆరోపిస్తున్నారు.ఎమ్మెల్యే వంశీపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడికి దిగినట్లు తెలుస్తోంది. దాడిలో 50-60 మంది అల్లరి మూకలు పాల్గొన్నారు. పోలీసుల సాక్షిగా వంశీ అనుచరుల విధ్వంసకాండకు దిగారని టీడీపీ నేతలు చెబుతున్నారు. మొదట టీడీపీ ఆఫీస్ దగ్గర ఎమ్మెల్యే వంశీ రెక్కీ నిర్వహించారని చెబుతున్నారు. వంశీపై ఫిర్యాదు చేయడానికి టీడీపీ నేతలు పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. టీడీపీ నేతలు వెళ్లిన వెంటనే కార్యాలయంపై వంశీ అనుచరుల దాడికి దాగారని చెబుతున్నారు. టీడీపీ కార్యాలయంలో ఎవరూ లేని సమయంలో వైసీపీ గూండాల దాడికి దిగారని టీడీపీ నేతలు అంటున్నారు.

# ప్రశ్నించే తత్వంతోనే విద్యార్థుల జీవితాల్లో వెలుగు



**విజయనగరం:** ప్రశ్నించే తత్వం అలవర్చుకోవటం ద్వారా విద్యార్థులు ఎన్నో కొత్త విషయాలను నేర్చుకోగలరని, తద్వారా వారికి ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి పేర్కొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల అభిరుచిని గుర్తించి వారిని ఆ దిశగా ప్రోత్సహించాలని సూచించారు. ప్రశ్నించే విద్యార్థుల పట్ల అసహనం ప్రదర్శించకుండా ఓపిగ్గా వారికి సమాధానాలు చెప్పాలని, వారికి అన్ని విధాలుగా ప్రోత్సాహం అందించాలని హితవు పలికారు. విద్యా శాఖ ఆధ్వర్యంలో స్థానిక సెయింటన్స్ పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలను కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ క్రమంలో జిల్లా నలుమూలల నుంచి వివిధ పాఠశాలల విద్యార్థుల ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించి కుశల ప్రశ్నలు వేశారు. వారు ప్రదర్శించిన ప్రాజెక్టులు నిజ జీవితంలో ఏ విధంగా ఉపయోగపడతాయో అడిగి తెలుసుకున్నారు.

ప్రదర్శనలకు విచ్చేసిన విద్యార్థులను, ఉపాధ్యాయులును ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి ప్రసంగించారు. భావితరాలకు ఉపయోగపడే విధంగా ప్రయోగాలు చేయాలని, వ్యవసాయ ఆధారిత ప్రాజెక్టులను రూపొందించాలని పేర్కొన్నారు. వర్తమాన, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని కొత్త ఆవిష్కరణలు చేయాలని సూచించారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు అనుగుణంగా ప్రత్యేక వర్క్ షాప్లు నిర్వహించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. మండల స్థాయిలో ఎంపికైన 135 ప్రాజెక్టులు రూపొందించిన విద్యార్థులను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. భవిష్యత్తులో వీటి సంఖ్య మరింత పెరగాలని అభిప్రాయడ్డారు. ప్రాథమిక స్థాయిలో బోధించే ఉపాధ్యాయులు పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వారి అభిరుచులను గుర్తించి లక్ష్యాలను నిర్దేశించాలని సూచించారు. యువత స్వయం ఉపాధి వైపు మరలేలా ప్రోత్సహించాలన్నారు.

**ఆకట్టుకున్న ప్రదర్శనలు**

జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో భాగంగా విద్యార్థులు వివిధ రకాల ప్రాజెక్టులను తీర్చిదిద్దారు. ప్రయాణ సమయాల్లో అంధులకు ఉపయోగపడే విధంగా పరికరాలు, వ్యవసాయ పనులకు వెళ్లే రైతులపై పాములు దాడులు చేయకుండా సహకరించే కర్రలాంటి పరికరం ప్రదర్శనలో ఉంచగా కలెక్టర్ ఆసక్తిగా తిలకించారు. దాని పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. వీటితో పాటు సేంద్రీయ వ్యవసాయ విధానాలు, భూసార పరిరక్షణ, సోలార్ సిస్టం, నడక మార్గాల్లో ప్రత్యేక మెట్లను ఏర్పాటు చేసి తద్వారా విద్యుత్ ఉత్పత్తి, స్టార్టప్‌లు, కొత్త యాప్‌ల రూపకల్పన తదితర అంశాలకు సంబంధించిన ప్రాజెక్టులు చూపరులను ఆలోచింపజేశాయి. విశేషంగా ఆకట్టుకున్నాయి.

కార్యక్రమంలో డీఈవో లింగేశ్వరరెడ్డి, డిప్యూటీ డీఈవోలు వాసుదేవరావు, తిరుపతినాయుడు, డీసీఈబీ సెక్రటరీ సన్యాసిరాజు, సెయింట్ ఆన్స్ పాఠశాల హెచ్.ఎం. సిస్టర్ లూర్థు మేరీ, సైన్స్ కో-ఆర్డినేటర్ కృష్ణారావు, న్యాయ నిర్ణేతలు, వివిధ పాఠశాలల ప్రాధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మిడిమిడి జ్ఞానం ఉన్నవారు పాలకులైతే మాతృభాష మృతభాషగా మారే ప్రమాదం: పవన్ కళ్యాణ్



నేడు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21న ప్రపంచవ్యాప్తంగా నిర్వహించాలని యునెస్కో నిర్ణయించడంతో 2000 సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ప్రపంచంలో ఉన్న అన్ని భాషలను రక్షించుకోవాలని, భాషా సాంస్కృతిక వైవిధ్యాన్ని కాపాడుకోవాలని తద్వారా మన జీవవైవిధ్యాన్ని కాపాడుకోవడం కోసం యునెస్కో తీసుకున్న ఈ నిర్ణయంతో ఫిబ్రవరి 21వ తేదీన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఈ సందర్భంగా భాష యొక్క గొప్పతనాన్ని చెప్పి, మాతృభాషను పరిరక్షించుకోవాల్సిన అవసరాన్ని తెలియజేశారు జనసేన అధినేత పవన్ కళ్యాణ్.

అమ్మభాష గొప్పతనాన్ని చెప్పిన పవన్ కళ్యాణ్ పవన్ కళ్యాణ్ తెలుగు భాష పట్ల విపరీతమైన మక్కువను చూపించే వ్యక్తి. తెలుగు భాష పరిరక్షణ కోసం అనేకసార్లు తనదైన శైలిలో స్పందించిన వ్యక్తి. ఇక తాజాగా అంతర్జాతీయ మాతృ దినోత్సవం సందర్భంగా భాషను పరిరక్షించుకోవలసిన అవసరాన్ని తెలియజేస్తూ ప్రజలే భాషోద్ధారకులు కావాలంటూ పిలుపునిచ్చారు పవన్ కళ్యాణ్. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసిన ఆయన మనోవికాసానికి మూలధనం మాతృభాష అంటూ పేర్కొని అదే అమ్మ భాష అని అమ్మ భాష యొక్క గొప్పతనాన్ని తెలియజేశారు.

తెలుగువారందరికీ శుభాకాంక్షలు తెలిపిన పవన్ కళ్యాణ్ బిడ్డకు ఉగ్గుపాలతోనే లోకజ్ఞానాన్ని కలిగించేది మాతృభాషేనని గుర్తించిన ఐక్యరాజ్యసమితి ఉపాంగమైన యునెస్కో ఫిబ్రవరి 21వ తేదీన ప్రతిఏటా మాతృభాషా దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా నిర్వహించడం ఎంతో ముదాహమని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఈ సుదినాన్ని పురస్కరించుకొని తెలుగు వారందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని పవన్ కళ్యాణ్ తెలిపారు.

మాతృ భాష మృత భాషగా మారకుండా కాపాడాల్సింది ప్రజలే మాతృభాష పదిలంగా ఉన్నప్పుడే మన సంస్కృతి సాంప్రదాయాలు పదిలంగా ఉంటాయని తెలిపిన పవన్ కళ్యాణ్ అప్పుడే జాతి సజీవంగా, సగర్వంగా అలరారుతుంది అంటూ అభిప్రాయం వ్యక్తం చేశారు. అయితే మిడిమిడి జ్ఞానం కలిగిన వారు పాలకులు అయితే మాతృభాష మృత భాషగా మారిపోయే ప్రమాదం పొంచి ఉంటుందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఇక ఈ వ్యాఖ్యలతో పరోక్షంగా జగన్ ను టార్గెట్ చేసినట్టు తెలుస్తుంది. అటువంటి క్లిష్ట సమయాల్లో ప్రజలే భాషను ఉద్ధరించే వారిగా మారవలసిన అవసరం ఉందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు .

ఉన్నత విద్యలో మాతృభాషను ప్రోత్సహించాలి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గవర్నర్ గా నియమితులైన శ్రీ ఎస్ అబ్దుల్ నజీర్ గారికి యుజిసి చైర్మన్ మామిడాల జగదీష్ గారు రాసిన లేఖలో ఉన్నత విద్యలో మాతృభాషను ప్రోత్సహించాలని, పాఠ్యపుస్తకాలు మాతృభాషలో అందించేలా చూడాలని కోరారు. యుజిసి చైర్మన్ మామిడాల జగదీష్ పేర్కొన్న అంశాలను ప్రతి ఒక్కరూ పరిగణనలోకి తీసుకోవాలని పవన్ కళ్యాణ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. జయతే మాతృభాష.. జయ జయహే తెలుగు భాష అంటూ పవన్ కళ్యాణ్ మాతృభాష పై తన భాషాభిమానాన్ని వ్యక్తం చేశారు. భాషను కాపాడుకోవాల్సిన అవసరాన్ని ప్రతి ఒక్కరికి అర్థమయ్యేలా చెప్పారు.

# 25 తేదీ లోగా ఇ క్రాప్ నమోదు పూర్తికావాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఇ క్రాప్ నమోదు ఈ నెల 25 తేదీలోగా పూర్తికావాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయం నుండి వ్యవసాయ అనుబంధ రంగాల ప్రగతి పై మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇ క్రాప్ నమోదు ఈ నెల 25లోగా పక్కగా పూర్తి చేయాలని, పంట నమోదులో తప్పులు ఉన్న పక్షంలో సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులు పై చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతుల ఉత్పాదక సామర్థ్యం, ఆర్థికాభివృద్ధి సాధించాలన్న లక్ష్యంతో అమలు చేస్తున్న పథకాలుపై దృష్టి సారించాలని అన్నారు. జీడి పంటపై గ్రామాల్లో తోట బడి నిర్వహించి రైతులకు అవగాహన, మెళు కువలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు శిక్షణా కేంద్రం ప్రిన్సిపాల్ శారద, జిల్లా పశు సంవర్థక అధికారి డా, ఆరిక ఈశ్వర రావు, జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి కె.ఎస్.ఎన్.రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మే నాటికి వంద మొబైల్ టవర్లు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మన్యం జిల్లాలో వచ్చే మే నాటికి వంద మొబైల్ టవర్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. జిల్లాలో మొబైల్ టవర్ల నిర్మాణంపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళ వారం మొబైల్ ఆపరేటర్లతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. 179 ప్రదేశాల్లో స్థలాలను ఇప్పటికే కేటాయించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. మొబైల్ ఆపరేటర్లు తమ పనుల ప్రగతిని వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి చివరి నాటికి దాదాపు 25 వరకు పూర్తి అవుతున్నాయని, వాటన్నింటిని వెంటనే ఆపరేషన్ లోకి తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు. ఇదే వేగంతో పనిచేసి మార్చి, ఏప్రిల్ నెలల్లోను కనీసం మరో 30 చొప్పున పూర్తిచేసి మే నాటికి వంద టవర్లు ఆపరేషన్ లోకి తీసుకురావాలని ఆయన స్పష్టం చేశారు. అటవీ ప్రాంతంలో ఉన్న స్థలాలపై జిల్లా కమిటి దృష్టికి తీసుకువెళ్లి వెంటనే సమస్య పరిష్కారం చేసుకోవాలని ఆయన సూచించారు. రిజర్వ్ అటవీ ప్రాంతంలోవున్న స్థలాల్లో త్వరగా పరిష్కరించుటకు చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. జిల్లాకు 182 టవర్లు మంజూరు కాగా ఎయిర్ టెల్ కు 34, జియోకు 75, బి.ఎస్.ఎన్.ఎల్ కు 73 ప్రదేశాల్లో టవర్ల నిర్మాణానికి కేటాయించారు. ఇందులో జియ్యమ్మవలస మండలంలో 7, కొమరాడ మండలంలో 21, గుమ్మలక్ష్మీ పురం మండలంలో 52, కురుపాం మండలంలో 32, పాచిపెంట మండలంలో 18, సాలూరు మండలంలో 21, సీతంపేట మండలంలో 27, మక్కువ మండలంలో 2, భామిని, పార్వతీపురం మండలాల్లో ఒక్కొక్కటి నిర్మించనున్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావు, పాలకొండ సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత, ఎయిర్ టెల్, బి.ఎస్.ఎన్.ఎల్, జియో ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మనదేశంలో ఇప్పటివరకు రైలు కూత వినని రాష్ట్రం?



ఇప్పటివరకు భారతదేశంలో రైల్వేలైను లేని, రైలు కూత వినని రాష్ట్రం ఉందంటే ఆశ్చర్యంగా లేదూ. రైల్వే స్టేషన్ లేని ఏకైక రాష్ట్రంగా సిక్కిం నిలిచింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలవుతున్నా ఈ రాష్ట్రం ఏ రైల్వే వ్యవస్థతో అనుసంధానం కాలేదు. ఇక్కడ రవాణా మొత్తం రోడ్డుమార్గంద్వారానే జరుగుతోంది. 6 లక్షల జనాభా ఉన్న సిక్కిం రాష్ట్రంలో ప్రజలెవరికీ రైలెక్కే అదృష్టం లేదు.

పశ్చిమ బెంగాల్ వెళ్లాల్సిందే.. ఎవరైనా రైలు ఎక్కాలంటే పొరుగునే ఉన్న పశ్చిమ బెంగాల్ వెళ్లాల్సి ఉంటుంది. సిలిగురి, జల్పాయ్ గురి రైల్వేస్టేషన్ల నుంచి దేశంలోని ఇతర ప్రాంతాలకు వారు రాకపోకలు సాగిస్తున్నారు. సిక్కిం రాష్ట్రానికి ఇన్ని సంవత్సరాలుగా రైల్వే లైను లేకపోవడానికి భౌగోళిక పరిస్థితులే కారణం. ఈ రాష్ట్రంలో చాలావరకు అన్ని ప్రాంతాలు ఎత్తయిన పర్వతాలపై ఉంటాయి. ఇటువంటి క్లిష్టమైన ప్రాంతాల్లో రైల్వే లైను ఏర్పాటు చేయడానికి గతంలో అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానం తోడ్పడలేదు. 2008లో పశ్చిమ బెంగాల్ ను సిక్కిం రాష్ట్రంతో కలిపేందుకు సివోక్-రాంగ్ పో రైలు మార్గం నిర్మాణం దిశగా అడుగులు పడ్డాయి. అయితే ఈ ప్రాంతం వన్యప్రాణులు సంచరించే అభయారణ్యాలు, కొండ చరియలు విరిగిపడే అవకాశం ఉండటంతో పాటు నిధుల కేటాయింపులో జాప్యం జరగడం కూడా ప్రాజెక్టుకు అనుమతులు రావడంలో ఆలస్యం జరిగింది.

త్వరలోనే రైలు కూత.. 2016 కల్లా అడ్డంకులు తొలగిపోవడంతో ఈ మార్గంలో పనులు వేగవంతమయ్యాయి. 2021కల్లా ప్రాజెక్టు పూర్తవుతుందనుకున్నప్పటికీ కరోనా కారణంగా సాధ్యపడలేదు. ఇప్పటికీ నిర్మాణాలు జరుగుతున్నాయి. పశ్చిమబెంగాల్ నుంచి సిక్కిం రాష్ట్రాన్ని కలిపేలా సివోక్-రాంగ్‌పో రైల్వే మార్గం నిర్మాణం పనులు ప్రస్తుతం వేగంగా జరుగుతున్నాయి. ఇర్కాన్ ఇంటర్నేషనల్ కంపెనీ ఈ పనులు చేస్తోంది. సివోక్-రాంగ్‌పో లైన్ పూర్తయితే రెండో దశలో గ్యాంగ్‌టక్‌కు రైళ్ల రాకపోకలు సాధ్యమవుతాయని రైల్వేశాఖ అధికారులు చెబుతున్నారు. ఇక్కడ రైల్వే లైను నిర్మాణానికి అనుమతి లభించడమే కఠినమైన ఆంక్షల మధ్య లభించింది.

పట్టాలపై సెన్సర్ల అమరిక ట్రాక్ పై రైళ్ల వేగం, పట్టాలపై వన్యప్రాణుల సంచారం తెలిసేలా సెన్సర్ల అమరికతోపాటు ఇతర రక్షణ చర్యలు తీసుకుంటూ పనులు చేయాలని కాంట్రాక్టర్ ను ప్రభుత్వం ఆదేశించింది. గత కొన్ని సంవత్సరాలుగా సిక్కింలో రైల్వే వ్యవస్థ త్వరలోనే అందుబాటులోకి వస్తుందనే మాటలు వినపడుతున్నప్పటికీ అమలుకు నోచుకోవడంలేదు. ప్రస్తుతం నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతుండటంతో ఆ రాష్ట్ర ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. త్వరలోనే తమ రాష్ట్రంలో రైల్వే లైను వస్తుందని, రైల్వే స్టేషన్ వస్తుందని, రైలు కూత వింటామని ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# ఎమ్మెల్సీ స్థానాలలో బిసి లకు పెద్దపేట చారిత్రాత్మకం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఎమ్మెల్సీ స్థానాలలో బిసి లకు పెద్దపేట చారిత్రాత్మకమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ ఇన్చార్జి కర్రి వేణు మాధవ్ అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈరోజు చారిత్రాచకమైనటువంటి విషయం జరిగిందని ఇది దేశంలో అన్ని భాషల్లో కూడా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని బడుగు బలహీన వర్గాలకు ఇది నిజంగా రాజ్యాధికార పండుగ రోజని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ ఇన్చార్జి కర్రి వేణు మాధవ్ అన్నారు. నిజంగా దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి కూడా ఇంతటి సాహసమైన నిర్ణయం తీసుకోలేదని వేణుమాధవ్ అన్నారు వాస్తవానికి రాజకీయ పార్టీలన్నీ కూడా రాజ్యసభ మరియు ఎమ్మెల్సీ స్థానాలను తమ పార్టీ ఆర్థికమైన బలోపేతం కొరకు కార్పొరేట్ వారికి లేదా ఆశిస్తున్నటువంటి ఆయా వర్గాల ఉన్నత వర్గాలకి ఇచ్చే సాంప్రదాయం ఇప్పటిదాకా కొనసాగింది దానిని తిరగరాసిన చరిత్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారికి దక్కిందని కర్రి వేణుమాధవ్ అన్నారు. 18 ఎమ్మెల్సీ స్థానాల్లో 75% అంటే 11 బీసీలకు 2 ఎస్సీలకు 1 ఎస్టీలకు అవకాశం ఇవ్వడం చాలా గొప్ప విషయమని ఇది దేశంలో అన్ని రాజకీయ పార్టీలు అవలంబించే విధంగా బడుగు బలహీన వర్గాలు ప్రజాసంఘాలు ప్రచారం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఇప్పటికే జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య గారి ఆధ్వర్యంలో 40 సంవత్సరాల పోరాటం చేస్తుంటే బీసీలు ముఖ్యమంత్రిగా ఉన్న పార్టీలు కూడా తీసుకొని నిర్ణయాన్ని ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు తీసుకోవడం అభినందనీయమన్నారు.

# వైసిపి ప్రభుత్వాన్ని పురపాలక సంఘం ప్రజానీకానికి మరింత చేరువ చేయడమే లక్ష్యం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** 6వ వార్డు సచివాల యం పరిధిలో గల గృహ సారుదులకు దిశానిర్దేశం ఎమ్మెల్యే అలజంగి జోగారావు చేసారు. పార్వతీ పురం పురపాలక సంఘం పరిధిలో గల 15 వార్డు సచివాలయంల వారీగా గృహసారథు లతో వరుస పార్టీ సమీక్ష కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్న స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు మంగళవారం నాడు దేవాంగుల వీధిలో గల దేవాంగుల సంక్షేమ భవనంలో 6వ వార్డు సచివాలయం పరిధిలో గల 11, 12 వార్డుల సచివా లయం కన్వీనర్లు, గృహ సారథులు మరియు కార్యకర్తలతో కలిసి నిర్వహించిన పార్టీ సమీక్షా సమావేశం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పాల్గొని పార్టీ భవిష్యత్ కార్యాచరణపై మరియు వచ్చే నెల 18వ తేదీ నుంచి గృహ సారథులు ఇంటి ఇంటికి వెళ్లి నిర్వహించ బోయే లి"జగన్ అన్నే మా భవిష్యత్తు"లి ప్రచార కార్యక్రమం నిర్వహణపై అను సరించాల్సిన విధి విధానాలను, అలానే కుటుంబాల వారీగా ప్రజలకు పూర్తి స్థాయిలో బరోసాగా నిలుస్తూ వారి సమ స్యలను, అవసరాలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చి పరిష్కరించే విధంగా ఎలా నడుచుకోవాలి అన్న అంశా లపై వారికి సవివరంగా వివరించడం జరిగింది. పురపాలక సంఘంలో వైసీపీ పార్టీ మరింత బలోపేతం చేయడమే మన అందరం ప్రధాన లక్ష్యంగా చేసుకుని రానున్న 2024 సాధారణ ఎన్నికల్లో వైసిపి పార్టీ ఘన విజయం సాధించేందుకు ప్రతీ ఒక్కరూ విధిగా బాధ్యతలు తీసుకుని సీఎం వైఎస్ జగన్ ని మళ్లీ సీఎంగా గెలిపించు కోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్క గృహ సారధి, కార్యకర్త, నాయకుల బుజస్కందాలపై కలదు అని ఎమ్మెల్యే తెలిపారు. అందుకు ముందుగానే పార్టీ కేడర్ అంతా సమాయత్తం అవ్వాలి అని మరీ ముఖ్యంగా సచివాలయం కన్వీ నర్లు, గృహ సారథులు అంతా వాలంటీర్ల సహకారంతో మీ మీ పరిధిలో గల ప్రతీ ఇంటి ఇంటికి వెళ్లి వారితో మమేకమై, వారి సమస్యలు, ఇబ్బందులను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడంతో పాటుగా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను అలానే వారికి ఈ మూడన్నరేళ్ళ కాలంలో అందచేసిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను గురించి వివరించి ప్రతీ కుటుంభం నుంచి ప్రజల పూర్తి మద్దతు కోరుతూ సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి ని మళ్లీ సీఎం గా గెలిపించు కోవాలని అందుకు వారి దీవెనలు అందివ్వాలి అని కోరుతూ రానున్న కాలంలో పార్టీ కార్యక్రమాలలో మరింత జోరుగా పాల్గొనాలి అని ఎమ్మెల్యే పిలుపు ఇస్తూ వారందరికీ దిశా నిర్దేశనం చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, పట్టణ జేసిఎస్ కన్వీనర్ గొర్లి మాధవరావు, స్థానిక కౌన్సిలర్ తాడ్డి అరుణ శంకర్రావు, కోఆప్షన్ సభ్యులు షేక్ గౌష్యా బేగం సఫి, ఇతర కౌన్సిలర్ సభ్యులు అర్ చిన్నం నాయుడు, ఎస్ లావణ్య, బి ఆనంద్, ఏఎంసి డైరెక్టర్ షేక్ సకీనా జాని, వైసీపీ సీనియర్ నాయకులు వి నేతాజీ, ఆకుల శ్రీనివాసరావు, గండి ప్రభావతి, షేక్ జలాల్, ఆయా వార్డు సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం పాటించడం దేశ చరిత్ర లో జగన్మోహనరెడ్డి కె చెల్లింది



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):**ఎమ్మెల్సీ స్థానాలకు సామాజిక న్యాయం పాటిస్తూ దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని సామాజిక న్యాయాన్ని పాటిస్తూ 18మంది ఎమ్మెల్సీ స్థానాలకు మా ప్రియతమ నాయకులు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేసి చూపించారనీ మాజీ ఎమ్మెల్యే ఆంధ్రప్రదేశ్ ఎస్ సి కమిషన్ మెంబర్ సవరపు జయమని అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూరాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వై ఎస్ జగన్మోహన్ రెడ్డి బి సి, ఎస్సి,ఎస్టీ,మైనారిటీ వర్గాలకుఎమ్మెల్సీ స్థానాలు ఇవ్వడంలో సమ న్యాయం పాటించారన్నారు.ఎన్నడూ లేని విదంగా ఇంతవరకు ఎ ముఖ్యమంత్రి చేయనివిధంగా ఎమ్మెల్సీ స్థానాలు కేటాయించడంలో సమన్యాయం పాటించారన్నారు.దేశ చరిత్ర లోనేఅన్ని సామాజిక వర్గాలకు సమ న్యాయం చేసూన్న ముఖ్య మంత్రి వై ఎస్ జగన్మోహనరెడ్డి కి దక్కిందన్నారు.ఇలాంటి ముఖ్య మంత్రి దేశ చరిత్ర లో లేరన్నారు.అందుకుగాను నేను వైఎస్ఆర్సిపి పార్టీలో ఉన్నందుకు గర్విస్తున్నాను. మన ముఖ్యమంత్రివర్యులు చేసిన సామాజిక న్యాయం వలన రాబోయే ఎన్నికల్లో పార్టీ అఖండ విజయం సాధిస్తుందని మనస్ఫూర్తిగా కోరుకుంటూ 2024 ఎన్నికలలో మన రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అఖండ విజయంతో వస్తారని కోరుకుంటున్నాను అన్నారు. కార్యక్రమం లో సీనియర్ వై సి పి నాయకులు, ఎస్సి సామాజిక వర్గానికి సేవా కార్యక్రమాలలో ముందుండే వ్యక్తులు సవరపు రామారావు (టీచర్ ) వై సి పి పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తలకి దెబ్బతగిలిందా.. బ్రెయిన్‌పై ఇలా ఎఫెక్ట్ పడుతుందట..



చాలా మందికి చిన్నతనంలో కానీ, పెద్దగా అయ్యాక కానీ, ఆటలాడుతున్నప్పుడు, జర్నీ చేసినప్పుడు తలకి దెబ్బ తగులుతుంటుంది. దీనిని కొంతమంది అలా వదిలేస్తారు. కానీ, దీని వల్ల భవిష్యత్‌లో బ్రెయిన్‌పై ఎఫెక్ట్ పడుతుందని చెబుతున్నారు. దెబ్బలు తగలడం వల్ల నరాలు, రక్తనాళాలపై ఎఫెక్ట్ పడి.. బ్రెయిన్‌లో కొన్ని మార్పులు జరుగుతాయని చెబుతున్నారు. దీని వల్ల బ్రెయిన్ పనితీరు తాత్కాలికగా కోల్పోతుంది. కొన్నిసార్లు దెబ్బ తీవ్రతను బట్టి శాశ్వతంగా కూడా బ్రెయిన్ పని చేయదు.

**దెబ్బ తగిలినప్పుడు..** ఏదైనా దెబ్బ తగిలిన మొదట్లో అంతగా ఇబ్బంది ఉండదు. దీనికి అప్పటికప్పుడు ఏదైనా ట్రీట్‌మెంట్ తీసుకుంటాం. కానీ, రోజులు, వారం గడిచే కొద్దీ ఈ సమస్య పెరిగి తీవ్రత పెరుగుతుంది. ఇది డెమెన్షియాకి కారణంగా కూడా మారుతుంది.

**డెమెన్షియా..** డిమెన్షియా గురించి మీకు తెలుసా.. ఇది తలలో సమస్య కారణంగా వస్తుంది. ముఖ్యంగా తాజా పరిశోధనల ప్రకారం తలకి దెబ్బలు తగలడం వల్ల, 3 సార్లు ఏదైనా దెబ్బలు తగిలితే ఈ సమస్య వస్తుందని ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీ పరిశోధకులు చెబుతున్నారు. 50 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ వయసు ఉన్నవారిపై అధ్యయనం చేసిన శాస్త్రవేత్తలు ఈ విషయం గురించి చెబుతున్నారు.

**పరిశోధకుల ప్రకారం..** తలకి మూడు సార్లు చిన్నపాటి ప్రమాదం, దెబ్బలు తగిలినా, ఒకేసారి తీవ్రమైన దెబ్బ తగిలిన వారికి ఈ ప్రమాదం ఉందని చెబుతున్నారు. ఈ కారణంగ్ ఆటలు ఆడుతున్నప్పుడు, యాక్సిడెంట్స్ సమయంలో తగిలిన దెబ్బల కారణంగా డెమెన్షియా వస్తుందని చెబుతున్నారు.

**దెబ్బలు తగలడాన్ని బట్టి..** జీవితంలో మీకు ఎన్నిసార్లు బ్రెయిన్‌కి దెబ్బ తగులుతుందో.. మీ బ్రెయిన్ పనితీరు కూడా అంతే ఇబ్బందిగా ఉంటుందని పరిశోధన చేసిన డాక్టర్ వెనెస్సా రేమాంట్ చెప్పారు. చిత్తవైకల్యానికి తల గాయాలు ప్రధాన ప్రమాదకారకం అని చెబుతున్నారు ఈయన. కొన్నిసార్లు చిన్న ప్రభావం కూడా బ్రెయిన్ దెబ్బతినడానికి డెమెన్షియా రావడానికి కారణమవుతుందని ఆధారాలు చెబుతున్నాయి.

ఆక్స్‌ఫర్డ్ అధ్యయనం ప్రకారం వ్యక్తులకి ఎన్నిసార్లు తలకి దెబ్బ తగిలిందని తెలుసుకుని వారి బ్రెయిన్ ఎగ్జామ్ స్కోర్‌ని పరీక్షించారు. వీటిని బట్టే దెబ్బల ఆధారంగా డెమెన్షియా వస్తుందని చెబుతున్నారు. ఈ వివరాలు జర్నల్ ఆఫ్ న్యూరో ట్రామాలో ప్రచురించారు.

**నెమ్మదిగా ప్రభావం..** తలకి తాకిన దెబ్బలు నెమ్మదిగా ఎఫెక్ట్ చూపిస్తాయని పరిశోధకులు చెబుతున్నారు. ఇలా తలకి దెబ్బ తాకిన వారు ఎక్కువగా ఆలోచించలేరు. పరిశోధకుల ప్రకారం.. ముఖ్యమైన ఘటనలు అనేవి బ్రెయిన్‌పై ఎఫెక్ట్ చూపిస్తాయి.


**టీబీఐ..** బ్రెయిన్‌పై ఎక్కువగా దెబ్బ తగలడాన్ని ట్రామెటిక్ బ్రెయిన్ ఇంజ్యూరీ అంటారు. దీని వల్ల సాధారణ బ్రెయిన్ పనితీరుకి ఆగిపోతుంది. స్వీడన్‌లోని Umea యూనివర్శిటీ పరిశోధకులు చేసిన మరో అధ్యయనం కూడా టీబీఐ డెమెన్షియాకి కారణంగా మారుతుందని చెబుతున్నారు. దెబ్బ తగిలిన మొదటి సంవత్సరంలో డెమెన్షియా వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని అధ్యయనం వెల్లడించింది

**డెమెన్షియా లక్షణాలు..** డెమెన్షియా వచ్చే ముందు కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. వాటిని గమనించాలని చెబుతున్నారు.

వాంతులు, మతిమరుపు, తీవ్రమైన తలనొప్పి.

**ఈ జాగ్రత్తలు తప్పనిసరి..** మీకు తలకు ఏదైనా దెబ్బ తగిలినప్పుడు కచ్చితంగా డాక్టర్ దగ్గరికి వెళ్ళాలి. అదే విదంగా ఎప్పటికప్పుడు ఆరోగ్యాన్ని కాపాడే జాగ్రత్తలు తీసుకోవాలి.

# పచ్చిబఠాణీలు ఇలా స్టోర్ చేస్తే.. ఏడాది పాటు పాడవకుండా ఉంటాయ్..!



క్యారెట్‌ఆలూబఠాణీ, వంకాయ బఠాణీ, ఆలూబఠాణీ, పన్నీర్ బఠాణీ.. బఠాణీతో ఏ కూర వండినా లొట్టలు వేసుకుని మరీ తింటాం. వీటితో సమోసా, కట్లెట్, కచోరీలు లాంటి స్నాక్స్ చేసినా ప్లేట్ చిటికెలో ఖాళీ చేసేస్తాం. బఠాణీ టేస్ట్‌లోనే కాదు.. పోషకాలలోనూ అదుర్స్ అని చెప్పుకోవాలి. బఠాణీలలో బి6, విటమిన్ సీ, ఫోలిక్ యాసిడ్, ప్రొటీన్, ఫైబర్, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అందుకే.. పచ్చిబఠాణీ వారి డైట్‌లో చేర్చుకోవడానికి చాలా ఇష్టపడుతూ ఉంటారు. ఐతే, సీతాకాలం పూర్తవుతోంది.. అంటే పచ్చి బఠాణీల సీజన్ కూడా పూర్తవుతున్నట్లే. సూపర్ మార్కెట్లో ఫ్రోజన్ బఠాణీ అన్ని సీజన్లలో దొరుకుతుంది కదా అని అనుకుంటున్నారా..? ఫ్రోజన్ బఠాణీలు నిలవుండేందుకు కెమికల్స్ వాడుతుంటారు. అవి ఎట్రాక్టివ్‌గా కనిపించడానికి కోసం ఆకుపచ్చ రంగు వేస్తారు. అవి తినడం వల్ల మేలు కంటే కీడే ఎక్కువని నిపుణులు చెబుతున్నారు. ఈ కాలంలో బఠాణీ కాయలు ఎక్కువగా కొని.. స్టోర్ చేసి సమ్మర్‌లోనూ ఎంజాయ్ చేయండి.

**పెన్సిల్ బఠాణీలు వాడండి..**

పెన్సిల్ బఠాణీలు రుచిలో తీపిగా ఉంటాయి. ఇవి ఏడాది పొడవునా తాజాగా ఉంటాయి. పెన్సిల్ బఠాణీల గింజల్లో పిండి పదార్థం తక్కువగా ఉంటుంది. ఇవి త్వరగా పాడవకుండా ఉంటాయి.

**ఆవ నూనె రాయండి..**

పచ్చి బఠాణీలను నిల్వ చేయడానికి, ముందుగా, బఠాణీలను ఒలిచి గింజలు వేరుచేయండి. వీటిలో నుంచి లేతగా ఉన్న బఠాణీలు, చిన్నఉన్నవాటిని వేరు చేయండి. వీటి వల్ల మిగిలినవి దెబ్బతినే అవకాశం ఉంది. మీరు పెద్దాగా, ముదిరినవి సెలెక్ట్ చేసుకోండి. ఇప్పుడు ఈ బఠాణీలపై 1 టీస్పూన్ ఆవాల నూనె వేసి బాగా కలపండి. వీటిని పాలిథిన్ బ్యాగ్‌లో వేసి టైట్‌గా రబ్బరు బ్యాడ్‌తో లాక్ చేయండి. ఈ బ్యాగ్‌ను ఫ్రిజ్‌లో ఉంచండి. ఇలా చేస్తే.. బఠాణీలు ఏడాది పొడవునా నిల్వ ఉంటాయి.

**ఉడకబెట్టండి..**

పచ్చి బఠాణీలను ఎక్కువ కాలం స్టోర్ చేయడానికి ఇది సింపుల్ పద్ధతి. మీరు నీరు మరగబెట్టి. దానిలో బఠాణీలు వేసి 2 నిమిషాలు ఉడకబెట్టండి. ఆ తర్వాత వడకట్టండి. వీటిని వెంటనే ఐస్ వాటర్‌లోకి ట్రాన్స్‌ఫర్ చేయండి. బఠాణీలు చల్లబడిన తర్వాత వాటిని శు భ్రమైన క్లాత్‌పై వేయండి. నీరు ఆరే వరకు ఉంచండి. ఆ తర్వాత వీటిని ఎయిర్ టైట్ బ్యాగ్‌లో వేసి జిప్ లాక్ చేయండి ఇలా చేస్తే బఠాణీలు ఏడాది పాటు నిల్వ ఉంటాయి.

**ఎండలో పెట్టండి..**

బఠాణీలను వలిచి.. ఆ గింజలను ఎండలో లేదా ఫ్యాన్ గాలిలో కాసేపు ఆరబెట్టండి. ఆ తర్వాత వీటిని శుభ్రమైన క్లాత్‌తో తుడిచి.. ఒక ఎయిర్ టైట్ కంటైనర్‌లో ఉంచండి. ఇలా చేస్తే.. బఠాణీలు 15 రోజుల నుంచి ఒక నెల వరకు పాడవకుండా ఉంటాయి.

# ఛాతీలో భారంగా ఉన్నా..? శ్వాస ఆడకపోయినా..? ఈ ఆయుర్వేద చిట్కాలతో వెంటనే రిలీఫ్ వస్తుంది..!





కరోనా వైరస్, ఆస్తమా, న్యుమోనియా, ఆస్తమా, క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ వంటి ఊపిరితిత్తులకు సంబంధించిన సమస్యలు.. ఊపిరితిత్తుల పనితీరుపై చెడు ప్రభావం చూపుతాయి. ఊపిరితిత్తులలో ఎలాంటి సమస్య వచ్చినా ఊపిరితీసుకునే సామర్థ్యం తగ్గిపోతుంది. కొన్ని సందర్భాల్లో కాలుష్యం, మనం తీసుకునే ఆహారం, ఇన్ఫెక్షన్లు.. శ్వాస తీసుకోవడం కష్టతరం చేస్తాయి. ఊపిరి ఆడకపోవడం, ఊపిరి పీల్చుకునేప్పుడు ఛాతీలో భారంగా అనిపించడం, ఊపిరి వేగంగా ఆడటం వంటి శ్వాసకోశ సమస్యలతో చాలా మంది ఇబ్బంది పడుతుంటారు. మనం ఆరోగ్యంగా ఉంటానికి.. శ్వాస ప్రక్రియ సక్రమంగా జరగాలి. ఆయుర్వేదంలోని మూలికలతో శ్వసకోశ సమస్యలను దూరం చేయవచ్చని అన్నారు.

**తులసి..** తులసి శక్తివంతమైన ఆయుర్వేద మూలిక. ఆయుర్వేదంలో అనేక వ్యాధుల చికిత్సలో దీన్ని ఉపయోగిస్తారు. తులసి ఆకులో యాంటీఆక్సిడెంట్లు, జింక్, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. తులసిలోని ఈ లక్షణాలు.. రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. తులసిలోని యాంటీ బాక్టీరియల్, యాంటీవైరల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు.. శ్వాసకోశ వ్యవస్థకు మేలు చేస్తాయి, ఇన్ఫెక్షన్లతో పోరాడుతాయి. బ్రాంకైటిస్, ఆస్తమా, ఇన్ఫ్లుఎంజా, దగ్గు, జలుబు వంటి సమస్యలు ఉన్నవారు తులసి ఆకుల రసాన్ని తేనెలో కలుపుకొని తాగితే మీకు త్వరగా ఉపశమనం లభిస్తుంది. శ్వాస తీసుకోవడం సులభతరం చేస్తుంది.

**పిప్పలి..** పిప్పలి.. జలుబు, దగ్గు చికిత్సకు సమర్థవంతంగా పనిచేస్తుంది. ఆయుర్వేదం ప్రకారం ఇది, శ్వాసకోశ వ్యవస్థకు ఒక వరంలాంటిది. పిప్పలి ఊపిరితిత్తుల పనితీరును మెరుగుపరుస్తుంది, కఫాన్ని తొలగిస్తుంది. పిప్పలిలో ఉంటే.. పైపెరిన్ ఇన్ఫెక్షన్ల నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. పిప్పలి పొడి తేనెలో కలిపి తీసుకుంటే.. ఊపిరితిత్తుల సమస్యలు, శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది.

**అతిమధురం..** గొంతు నొప్పి, దగ్గు వంచి సమస్యల నుంచి ఉపశమనం ఇవ్వడంలో అతిమధురం అద్భుతంగా పనిచేస్తుంది. ఆయుర్వేదంలో, ఈ మూలకను న్యుమోనియా, బ్రోన్కైటిస్, ఆస్తమాతో సహా అనేక దీర్ఘకాలిక వ్యాధులను చికిత్స చేయడానికి ఉపయోగిస్తారు. అతిమధురం ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పెంచుతుంది, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. అతిమధురంలో గ్లిసిరైజిన్ అనే టానిన్.. ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడటానికి శరీరాన్ని బలోపేతం చేస్తుంది. మీరు శ్వాస సమస్యలతో ఇబ్బంది పడుతుంటే.. రోజూ అతిమధురం టీ తాగితే, సమస్య పరిష్కారం అవుతుంది.

**నేలవేము..** నేలవేము ఆయుర్వేదం శక్తివంతమైన మూలిక. నేలవేములోని శక్తివంతమైన యాంటీ ఇన్‌ఫ్లమేషన్, యాంటీవైరల్, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు ఇన్‌ఫెక్షన్లు, జ్వరం, జలుబు, దగ్గు, ఫ్లూ, శ్వాసకోశ సమస్యలకు చికిత్స చేయడంలో సహాయపడతాయి.

**అడ్డసరం..** అడ్డసరం శ్వాసకోశ వ్యవస్థను బలపరుస్తుంది. ఊపిరితిత్తులను శు భ్రపరుస్తుంది. బ్రోన్కైటిస్, క్షయ వంటి ఊపరితిత్తుల సమస్యలకు గొప్ప ఔషధంలా పనిచేస్తుంది. దగ్గు, గొంతు నొప్పి, శ్వాస సమస్యల నుంచి ఉపశమనం కల్పిస్తుంది. అడ్డసరం ఆకుతో టీ చేసుకుని తాగితే.. ఊపిరి పీల్చుకోవడంలో ఇబ్బంది ఉంటే తొలగుతుంది.

# బరువు తగ్గాలంటే ఇంట్లోనే సులభంగా తయారు చేసే ఈ జ్యూస్?లు ఓసారి ట్రై చేసి చూడండి..!!



నేటికాలంలో చాలామంది అధిక బరువుతో బాధపడుతున్నారు. మారిన జీవనశైలి, ఆహారపు అలవాట్లు అధిక బరువుకు కారణం అవుతు న్నాయి. బరువు పెరగడం ఈజీ కానీ..తగ్గడం అంత తేలికైన పనికాదు. అందుకోసం చాలా కష్టపడాల్సిందే. బరువు తగ్గడానికి ప్రతిరోజూ వ్యాయామంతో పాటు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. బరువు తగ్గడానికి%ా%మీరు రోజూ తినే ఆహారం విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. ఇవే కాకుండా డైట్ లో కొన్ని ఆరోగ్యకరమైన పానీయాలు కూడా చేర్చుకున్నట్లయితే ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఈ పానీయాలు త్వరగా బరువు తగ్గేందుకు సహాయపడతాయి. అంతేకాదు మీ జీవక్రియను వేగవంతం చేస్తాయి. శరీరంలోని టాక్సిన్స్ ను బయటకు పంపిస్తాయి.

మీరు బరువును తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తుంటే మీకు సహాయపడే కొన్ని పానీయాల గురించి తెలుసుకుదాం. ఈ పానీయాలు బరువును తగ్గించడంలో సహాయపడతాయి. అంతేకాదు శరీరానికి కావాల్సిన పోషకాలను అందిస్తాయి. ఇంట్లోనే సులభంగా తయారు చేసుకునే ఆ పానీయాలేంటో ఓసారి చూద్దాం.

**మీ బరువును తగ్గించే 5 పానీయాలు:**

**1. నిమ్మరసం:** పరగడుపున నిమ్మరం తాగితే పగటిపూట అధిక ఆకలి కోరిక తగ్గుతుంది. ఫలితంగా బరువు తగ్గే అవకాశం ఉంటుంది. నిమ్మకాయలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. దీంతో జీర్ణక్రియ సమస్యలకు చెక్ పెడుతుంది. గుండె ఆరోగ్యంగా కూడా బాగుంటుంది. నిమ్మకాయ నీరు ఆమ్ల స్వభావం కలిగి ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థలోకి ప్రవేశించి తర్వాత హైడ్రోక్లోరిక్ ఆమ్లాన్ని ఉత్పత్తి చేస్తుంది. ఈ ఆమ్లం మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యలను తగ్గిస్తుంది. అందుకే బరువు తగ్గాలనుకునేవారికి నిమ్మకాయ రసం మంచి పరిష్కారమని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఉదయం వాకింగ్ వెళ్లేటప్పుడు ఒకగ్లాసులో సగం నిమ్మకాయను పిండుకుని తాగండి. మీకు తియ్యగా కావాలనుకుంటే అందులో కొంచెం తేనెను కలుపుకోవచ్చు. రుచితో పాటు అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

**2. పసుపు పాలు:** బరువు తగ్గాలనుకునేవారికి పసుపు పాలు పర్ఫెక్ట్‌గా పనిచేస్తాయి. పసుపులో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. అందుకే దీనిని వైద్యపరంగా ఉపయోగించడమే కాకుండా%ా%వంటల్లో ఉపయోగిస్తున్నారు. ఆయుర్వేద వైద్యంలో దీనిని చర్మ రుగ్మతలు, అలెర్జీలు, కీళ్ల నొప్పులు వంటి వ్యాధులకు నివారిణిగా ఉపయోగిస్తున్నారు. పసుపు పాలు పడుకునేముందు తాగితే ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని అందరికీ తెలిసిందే. కానీ ఉదయం పూట తాగితే కూడా ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చు. పసుపుపాలు ప్రతిరోజూ తాగినట్లయితే ఇందులో ఉండే యాంటీ మైక్రోబయల్ లక్షణాలు మీ రోగనిరోధకశక్తిని పెంపొందిస్తుంది. ప్రతిరోజూ పసుపుపాలు తాగినట్లయితే శరీర కొవ్వు కోల్పోతుందని వైద్యనిపుణు చెబుతున్నారు.

**3. సిట్రస్ నీరు:**

త్వరగా బరువు తగ్గాలనుకునేవారికి వాటర్ డిటాక్స్ చాలా అవసరం. బరువు తగ్గడంతో పాటు ఆరోగ్యంగా ఉండాలంటే పలు రకాల వాటర్ రెసిపిలను ప్రయత్నించవచ్చు. రోజు కేవలం నీటిని మాత్రమే తాగాలంటే కాస్త బోర్ గా ఫీల్ అవుతుంటాం. అందుకే నిమ్మ, పుదీనా,దోసకాయ, నారింజ ముక్కలను కలిపి సిట్రస్ నీటిని తయారు చేసుకోవచ్చు. శరీరం నిర్విషీకరణలో ఈ సిట్రస్ నీరు ఎంతగానో ఉపయోగపడుతుంది. ప్రతిరోజూ ఉదయం తీసుకుంటే బరువు తగ్గుతారు.

**4. గ్రీన్ టీ:** గ్రీన్ టీ బరువు తగ్గించడంతోపాటు జీవక్రియను పెంచేందుకు సహాయపడుతుంది. గ్రీన్ టీలో కెఫీన్ వంటి ముఖ్యమైన బయోయాక్టివ్ పదార్థాలు, కాటెచిన్స్ అనే ఒక రకమైన పాలిఫెనాల్స్ ఉన్నాయి. ఇవి శరీర జీవక్రియ రేటును పెంచడంలో సహాయపడతాయి. గ్రీన్ టీ బరువును తగ్గించడానికి ఒక అద్భుతమైన మార్నింగ్ డిటాక్స్ డ్రింక్. ఇది యాంటీ ఆక్సిడెంట్లతో నిండి ఉంటుంది. అంతేకాదు ఇందులో యాంటీబాక్టీరియల్ లక్షణాలు కూడా ఉంటాయి. ఇవి శరీరాన్ని అంటువ్యాధుల నుంచి రక్షిస్తాయి. బలమైన రోగనిరోధకశక్తిని పెంపొందిస్తుంది. గ్రీన్ లో తేనె, నిమ్మ, పుదీనా ఆకులను చేర్చుకుని తాగినట్లయితే మంచి ఫలితం ఉంటుంది. అంతేకాదు శరీరానికి కావాల్సిన పోషకాలను కూడా అందిస్తుంది.

**5. అజ్వైన్ నీరు:** బరువు తగ్గాలనుకునే వారు క్యారమ్ విత్తనాలను (అజ్వైన్) నీటితో ఎక్కువగా తీసుకుంటారు. అజ్వైన్ నీరు బరువు తగ్గడానికి ఎంతగానో ఉపయోగపడతాయి. ఉదయం పరగడపునే ఈ నీటిని తాగినట్లయితే బెల్లి ఫ్యాట్ తగ్గుతుంది. ఒక నెలలో 4-5 కిలోగ్రాముల బరువు తగ్గవచ్చు. ఒక టీస్పూన్ క్యారమ్ గింజ లను ఒక గ్లాసు వేడి నీటిలో కలిపి తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది.

బరువు తగ్గాలనుకునేవారు పైన పేర్కొన్న పానీయాలను మీ ఉదయపు దినచర్యలో చేర్చుకోండి. ఇవి బరువు తగ్గించడంతో పాటు పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. మానసికస్థితిని కూడా మెరుగుపరచడంలో కీలకం పనిచేస్తాయి.

# ఈ పండ్లను పొరపాటున కూడా కలిపి తినకూడదని ఎంతమందికి తెలుసు



రోజూ పండ్లు తినే అలవాటుంటే ఫిట్ అండ్ స్లిమ్‌గా ఉంటారు. ఆరోగ్యం కూడా ఉంటుంది. చాలా రకాల వ్యాధులు దరిచేరకుండా ఉంటాయి. డైటింగ్ నిమిత్తం కూడా చాలామంది ఫ్రూట్ సలాడ్ తీసుకుంటుంటారు. అయితే ఫ్రూట్ సలాడ్‌లో కలిపే పండ్లు ఎలాంటివనేది పరిశీలించాల్సి ఉంటుంది. ఎందుకంటే కొన్ని రకాల పండ్లు కలిపి తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి హాని కలుగుతుంది.

**ఏయే పండ్లను కలిపి తినకూడదు**

**ఆరెంజ్-క్యారట్**

ఆరెంజ్, క్యారట్ కాంబినేషన్ ఆరోగ్యానికి మంచిది కాదు. ఆరోగ్యానికి ముప్పుగా పరిణమిస్తుంది. ఈ రెండింటినీ ఒకేసారి తీసుకోవడం వల్ల గుండె మంట సమస్య ఏర్పడుతుంది. కిడ్నీలు పాడయ్యే అవకాశం కూడా లేకపోలేదు.

**జామ-అరటి**

జాంకాయం, అరటి కలిపి తీసుకోవడం మంచిది కాదు. ఈ కాంబినేషన్ ఆరోగ్యానికి సమస్యగా మారుతుంది. ఈ రెండు పండ్లను కలిపి ఒకేసారి తినడం వల్ల ఎసిడిటీ, తలనొప్పి వంటి సమస్యలు ఉత్పన్నమౌతాయి.

**పైనాపిల్-పాలు**

పైనాపిల్‌లో బ్రోమెలెన్ పోషక పదార్థముంటుంది. ఇది ఓ రకమైన ఎంజైమ్. పైనాపిల్ రసం నుంచి వస్తుంది. దీనిని పాలతో కలపడం వల్ల గ్యాస్, వాంటింగ్ సెన్సేషన్ వంటి సమస్యలు రావచ్చు.

**బొప్పాయి-నిమ్మ**

చాలామందికి పండ్లపై నిమ్మరసం పిండుకునే అలవాటుంటుంది. కానీ బొప్పాయిపై పొరపాటున కూడా అలా చేయవద్దు. అంటే బొప్పాయిపై నిమ్మరసం పిండటం మంచిది కాదు. ఎందుకంటే బొప్పాయి, నిమ్మకాయ అనేది ప్రమాదకర కాంబినేషన్. ఎనీమియా, హిమోగ్లోబిన్ సమస్య ఉత్పన్నం కావచ్చు.

**వెజిటబుల్స్-కూరగాయలు**

పండ్లతో కూరగాయల్ని కలిపి తీసుకోవడం కూడా మంచిది కాదు. కడుపులో విష పదార్థంగా మారుతుంది. ఫలితంగా అజీర్తి, తలనొప్పి, విరేచనాలు వంటి సమస్యలు రావచ్చు.

## ఈనెల 22న తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నామినేషన్ కార్యక్రమానికి తరలిరండి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఈనెల 22 బుధవారం ఉదయం తెలుగుదేశం ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు విశాఖపట్నం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు నామినేషన్ దాఖలు చేస్తున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు తరలి రావాలని పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు, ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు ఒక ప్రకటనలో కోరారు. విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం నుండి ఉదయం 9:30 గంటలకు ఊరేగింపుగా కలెక్టర్ కార్యాలయం చేరుకొని పార్టీ నాయకులతో కలిసి వెళ్లి కలెక్టర్ కి నామినేషన్ సమర్పిస్తారు. ఈ కార్యక్రమానికి అనకాపల్లి పార్లమెంటు పరిధిలో ఉన్న అన్ని నియోజకవర్గ ఇన్చార్జులు ,పార్లమెంట్ కమిటీ సభ్యులు, అనుబంధ సంస్థలు తెలుగు రైతు టి ఎన్ టి యు సి తెలుగు మహిళ తెలుగు యువత తెలుగు విద్యార్థి మండల పార్టీ అధ్యక్షులు మరియు కమిటీ సభ్యులు కస్టర్ కమిటీ కన్వీనర్ కో కన్వీనర్ బూత్ కన్వీనర్ ఎన్టీఆర్ బాలకృష్ణ అభిమానులు పార్టీ సానుభూతిపరులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము.

## తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీ జోలికి వస్తే ఖబడ్దార్

### వెంటనే ప్రభుత్వం లిక్విడేటర్ ను రద్దు చేయాలి. మాజీ ఎమ్మెల్యే పీలా ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకుల ధర్నా





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి వివి రమణ కోపరేటివ్ సుగర్స్ ఆస్తుల జోలికి వస్తే ఊరుకునేది లేదని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ హెచ్చరించారు. షుగర్ ఫ్యాక్టరీ రైతులదని, దానిపై ప్రతీ రూపాయి షేర్ హోల్డర్స్ అయిన రైతులకు చెందుతుందని అన్నారు. తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీ ఆస్తులను దోచుకోవడానికి మంత్రి గుడివాడ అమర్నాథ్ కుట్ర పన్నారాని అన్నారు.షుగర్ ఫ్యాక్టరీకి 30కోట్లు అప్పులను చూపించి 300కోట్ల రూపాయల ఆస్తులను దొచుకుందామని మంత్రి గుడివాడ అమర్నాథ్ కుట్రపన్నారాని ఆరోపించారు. మంగళవారం అనకాపల్లి మండలం, తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీపై ప్రభుత్వం నియమించిన లిక్విడేటర్ ను రద్దు చేయాలని, ఫ్యాక్టరీ సర్వసభ్య సమావేశం నిర్వహించాలనీ డిమాండ్ చేస్తూ తుమ్మపాల ఫ్యాక్టరీ వద్ద రోడ్డుపై తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు బైఠాయించారు. ఈ సందర్భంగా పోలీసులు వారిని బలవంతంగా అరెస్టు చేసి పోలీసు స్టేషను కు పోలీసులు ప్రయత్నించారు. షుగర్ ఫ్యాక్టరీ అనేది పరిశ్రమే కాదు 13వేల మంది రైతుల జీవితాలు అని అన్నారు.వెంటనే జిల్లా కలెక్టర్ వచ్చి లిఖిత పూర్వకంగా హామి ఇచ్చేంత వరకు ఇక్కడ నుండీ కదలం అనీ అన్నారు.ఎన్ని అరెస్టులు చేసినా సిద్ధం కానీ షుగర్ ఫ్యాక్టరీ జోలికి వస్తే ఊరుకోము అని వెంటనే షుగర్ ఫ్యాక్టరీ సర్వసభ్య సమావేశం నిర్వహించాలి డిమాండ్ చేశారు. కొద్ది సేపు పోలీసులకు పార్టీ శ్రేణులకు, కార్మికులకు తోపులాట జరిగింది. షుగర్ ఫ్యాక్టరీనీ ఇద్దరు బడా వ్యాపారస్తులకు కట్టబెట్టేందుకు మంత్రి గుడివాడ అమర్నాథ్ కుట్ర పన్నారని ఆరోపించారు. తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీ కి ఏమైనా ఐతే మంత్రి గుడివాడ అమర్నాథ్ చరిత్ర హీనుడుగా నిలిచి పోతాడని అన్నారు. షుగర్ ఫ్యాక్టరీ పై ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. చెరుకు రైతులే మంత్రి గుడివాడ అమర్నాథ్ ను తరిమికొడాతారని అన్నారు. అట్టకేలకు పోలీసులు మాజీ ఎమ్మెల్యే పీల గోవింద సత్యనారాయణ ను తెలుగుదేశం పార్టీనాయకులను అనకాపల్లి ఇంచార్జ్ డి.ఎస్.పి మల్ల మహేష్ ఆధ్వర్యంలో పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు . ధర్నా కార్యక్రమంలో పార్టీ నాయకులు కో ట్నీ బాలాజి, మళ్ళ సురేంద్ర,కొణతాల శ్రీనివాసరావు, కర్రి బాబీ, నడిపల్లి గణేష్, తలారి కాశీ నాయుడు, చదరం కాశీ, సబ్బవరపు గణేష్, పోలరపు త్రినాద్, ఆకుల శ్రీను, చెక్కల శ్రీనివాసరావు, శెట్టి వెంకట రమణ, సందిన సునీల్,కొణతాల రత్న కుమారి, వేగి వెంకటరావు,తదితరులు పాల్గొన్నారు.

## 11 వ వార్డు లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** పట్టభద్రులు ఎన్నికల మార్చి 13వ తేదీన నేపథ్యంలో విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు 11వ వార్డు అధ్యక్షుడు ముగడ రాజారావు ఆధ్వర్యంలో స్థానిక 11వ వార్డు ముస్తఫా కాలనీలో పట్టభద్రుల ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచారంలో పట్టబద్ధుల ఓటర్లను కలిసి మన పార్టీ బలపరిచిన అభ్యర్థి వేపాడ చిరంజీవి రావు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ ప్రచారంలో వార్డు కార్యదర్శి ఆబోతుల అప్పలనాయుడు, కృష్ణంరాజు, కాలేశా, కడుపుట్ల చిన్నారావు, వెంకటేశ్వరరావు , నింగబోత అప్పారావు, వసంతరావు కొల్లి ఏర్రాజీ రావు, జ్యోతి, లలిత, పాల్గొన్నారు.


## ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సి ఎన్నిక కోసం ఎమ్మెల్యే అలజంగి జోగారావు కసరత్తు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక కోసం ఎమ్మెల్యే జోగారావు సారథ్యంలో క్యాంప్ కార్యాలయంలో ముమ్మరంగా కొన సాగుతున్న ఓట్ల గుర్తింపు కసరత్తువచ్చే మార్చి నెలలో జరగనున్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సి ఎన్నిక కోసంఎమ్మెల్యే అలజంగి జోగారావు సారథ్యంలో పార్వతీపురం నియోజకవర్గం పరిధిలో గల పోలింగ్ కేంద్రాల వారీగా గ్రాడ్యుయేట్ ఓట్లు జాబితాను పరిశీలన చేస్తూ గ్రామాలు, వార్డుల వారీగా ఓటర్లను గుర్తించే పనిలో నిమజ్ఞం అయిన ప్రజా ప్రతినిధులు, వైసీపీ శ్రేణులు. మార్చిలో జరగబోయే పట్టబధ్రుల ఎమ్మెల్సి ఎన్నికను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎమ్మెల్యే తన నియోజకవర్గ పరిధిలో వైసీపీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గారికి (1 ప్రాధాన్యతా ఓటు) అత్యధిక మెజారిటీ అందించడమే లక్ష్యంగా చేసుకుని వైసీపీ శ్రేణులతో కలిసి తీవ్రంగా కృషి చేయడం జరుగుతుంది.

## మరో కీలక నేత బీజేపీకి గుడ్ బై ?..

### ఏపి బిజెపి లో అసలేం జరుగుతోంది..?




**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో బలపడాలన్న బీజేపీ పెద్దల ఆశలన్నీ అడియాసలే అవుతున్నాయా..? ఏపీ బీజేపీలో కీలక నేతలకు పొగపెట్టే కార్యక్రమం యథేచ్ఛగా సాగుతోందా..? పార్టీలో ఒకరిద్దరి పెత్తనం వల్ల కీలక నేతలంతా బయటికి రావడానికి సిద్ధమైపోతున్నారా..? ఆ ఒకరిద్దరూ బయటికి వస్తే ఇక బీజేపీకి మిగిలేది గుండు సున్నానేనా..? మొన్న కన్నా లక్ష్మీ నారాయణ బీజేపీకి గుడ్ బై చెప్పేయగా.. నిన్న పురంధేశ్వరిని టార్గెట్ చేశారనే వార్తలు ఒక్కసారిగా గుప్పుమన్నాయ్. ఇవాళ ఏకంగా ఓ కీలక నేత బీజేపీకి గుడ్ బై చెప్పేయాలని భావిస్తున్నారా..? అంటే తాజా పరిణామాలను బట్టి చూస్తే ఇదే అక్షరాలా నిజమనిపిస్తోంది. ఇంతకీ కమలం పార్టీపై కస్సుబుస్సుమంటున్న ఆ కీలక నేత ఎవరు..? ఆయన్ను టార్గెట్ చేశారా.. లేకుంటే పార్టీ నేతల తీరు నచ్చకే ఆయనే బయటికి రావాలని అనుకుంటున్నారా..?

**అసలేం జరుగుతోంది..?**

ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోమువీర్రాజుకు ఆ పార్టీలోని కొందరు నేతలకు చాలా రోజులుగా అస్సలు పడట్లేదు. ముఖ్యంగా మాజీ మంత్రి, సీనియర్ నేత కన్నా లక్ష్మీ నారాయణ- సోమువీర్రాజుకు మధ్య పచ్చగడ్డేస్తే భగ్గుమనే పరిస్థితులు ఉన్నాయి. ఇదంతా అధ్యక్ష పదవి మార్పిడి వల్లే వచ్చింది. అప్పట్నుంచి ఇద్దరి మధ్య పెరిగిన వైరం రోజురోజుకూ పెరిగిందే తప్ప తగ్గలేదు. ఆఖరికి కేంద్రం నుంచి పెద్దలు వచ్చి నచ్చజెప్పినా కన్నా మాత్రం తగ్గేదేలే అన్నట్లుగా బీజేపీకి గుడ్ బై చెప్పేసి రేపో.. మాపో టీడీపీ అధినేత చంద్రబాబు సమక్షంలో పసుపు కండువా కప్పుకోబోతున్నారు. సోమవారం నాడు కూడా కన్నాతో టీడీపీకి చెందిన ఒకరిద్దరు ముఖ్యనేతలు చేరికపై చర్చించి వచ్చారు. ఇదంతా ఇలా జరుగుతుండగానే.. అధిష్ఠానం వద్ద పలుకుబడి కలిగిన కొందరు రాష్ట్ర నాయకులు పార్టీలోని కొందర్ని పొమ్మనలేక పొగబెడుతున్నారనే ఆరోపణలు బహిరంగంగానే వినిపించాయి. కన్నా లక్ష్మీనారాయణను పంపాక తదుపరి లక్ష్యం ఎన్టీఆర్ కుమార్తె, కేంద్ర మాజీ మంత్రి దగ్గుబాటి పురందేశ్వరేనని బీజేపీ వర్గాల్లో పెద్దఎత్తున చర్చ జరిగింది.

**ఎవరా కీలక నేత..!**

బీజేపీలో మొదలైన ఈ అసంతృప్తుల వ్యవహారం, విబేధాలు సమసిపోక ముందే.. బీజేపీకి చెందిన కీలక నేత, మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు పార్టీలో పరిస్థితులు అసలు బాగోలేవని మీడియా ముందే చెప్పడం ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్ అయ్యింది. అసలు ఏపీ బీజేపీలో ఏం జరుగుతోందో అర్థం కావట్లేదని.. కార్యకర్తలతో మాట్లాడే తీరిక కూడా అధిష్టానానికి లేదని ఆరోపించారు. పార్టీలో అసలేం జరుగుతోంది..? ఎవరేం చేస్తున్నారు..? రాజకీయ పరిణామాలన్నింటినీ హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లానన్నారు. అంతటితో ఆగని ఆయన.. ఫ్లోర్ లీడర్‌గా పనిచేసిన తన మాటే హైకమాండ్ వినే పరిస్థితిలో లేదని మీడియా ముందే తన అసంతృప్తిని వెళ్లగక్కారు. సోమవారం సాయంత్రం కన్నా లక్ష్మీనారాయణతో ఈయన సమావేశం అయ్యారు. ఆ భేటీ తర్వాత విష్ణు చేసిన ఈ కామెంట్స్‌తో కన్నా బాటలోనే ఈయన కూడా నడుస్తారని అందరికీ అర్థమైపోయింది. మరోవైపు.. రేపో మాపో విష్ణు బీజేపీకి గుడ్ బై చెప్పినా పెద్దగా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదంటున్నారు విశ్లేషకులు.

**ఏ పార్టీలో చేరొచ్చు..!**

2014 ఎన్నికల్లో బీజేపీ-టీడీపీ పొత్తులో భాగంగా విశాఖపట్నం నార్త్ నుంచి పోటీచేసిన విష్ణుకుమార్ రాజు.. 18,240 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఆ తర్వాత 2019 ఎన్నికల్లో పొత్తు లేకుండా బీజేపీ తరఫున పోటీచేయగా.. గతంలో వచ్చిన మెజార్టీ కంటే 550 ఓట్లు అనగా 18,790 మాత్రమే ఓట్లు వచ్చాయి. అంటే ఆ నియోజకవర్గంలో బీజేపీ పరిస్థితి ఎలా ఉందో దీన్ని బట్టి చెప్పుకోవచ్చు. అయినా ఎక్కడా అసంతృప్తికి లోనుకాకుండా తనవంతుగా నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కోసం విష్ణు ప్రయత్నాలు చేస్తూనే వస్తున్నారు. అయితే ఈ మధ్య పార్టీలో నెలకొన్న విబేధాలు రాజుకు బాగా చికాగు తెప్పించాయట. అందుకే ఇక బీజేపీలో ఉండటం కంటే పార్టీ మారితో బాగుంటుందని అభిమానులతో మాట్లాడి భవిష్యత్ కార్యాచరణ ప్రకటించాలని భావిస్తున్నారట. 2019 ఎన్నికలకు ముందే ఈయన వైసీపీ తీర్థం పుచ్చుకుంటారని వార్తలు వచ్చినప్పటికీ అవి రూమర్స్‌గానే ఉండిపోయాయి. ఇప్పుడు ఆయన కన్నాతో భేటీ కావడంతో టీడీపీలో చేరుతారనే తెలుస్తోంది. టీడీపీ అధినేత చంద్రబాబుతో.. విష్ణుకు మంచి సత్సంబంధాలే ఉన్నాయి. ఒకవేళ కన్నా బాటలోనే ఈయన కూడా టీడీపీ తీర్థం పుచ్చుకున్నా ఆశ్చర్యపోనక్కర్లేదేమో.

## పాఠశాలల విలీన చర్యలు ఉపసంహరించుకోవాలి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లాల్లో 168 ప్రాథమిక పాఠశాలలు మూసేయాలన్న ఆలోచనను ప్రభుత్వం వెనక్కుతీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం డిమాండ్ చేశారు. రేషనల్కెజేషన్, పాఠశాలల విలీనానికి సంబంధించిన జిఒ 117, 128లపై కోర్టులో తుదితీర్పు రాకముందే అనధికారికంగా పాఠశాలలను విలీనం చేయడం సమంజసంకాదన్నారు.

కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా చట్టం అమల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులను విద్యకు దూరంచేసే నిర్ణయాలు చేయడం సరికాదని సరికాదన్నారు. గతంలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో 330 ప్రాథమిక పాఠశాలల్లోని మూడు, నాలుగు, ఐదు తరగతులను కిలోమీటర్ దూరంలోని ఉన్నత పాఠశాలల్లో విలీనం చేయడంతో అనేక మంది విద్యార్థులు చదువుకు దూరమయ్యారని గుర్తుచేశారు. విద్యా హక్కు చట్టం ప్రకారం విద్యార్థుల నిష్పత్తికి తగినట్లు ఉపాధ్యాయులను నియమించాల్సిందిపోయి, తరగతులను విలీనంచేసి ఉపాధ్యాయులను మిగులుచూపించడం అన్యాయమన్నారు. ప్రభుత్వ తప్పుడు విద్యా విధానాలు వల్ల పేద విద్యార్థులకు చదువు అందుబాటులో లేకుండాపోతుందని, మరోవైపు ఉపాధ్యాయ పోస్టుల భర్తీ లేనందున నిరుద్యోగులకు నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. మూడు,నాలుగు, ఐదు తరగతులను విలీనం చేసిన పాఠశాలల్లో పది మంది కంటే తక్కువున్న ఒకటి, రెండు తరగతులను కిలోమీటర్ పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో విలీనం చేయడానికి సిద్ధపడ్డం సరికాదన్నారు. ప్రభుత్వం ఇప్పటికయినా తక్కువ విద్యార్థులున్న పాఠశాలలను విలీనం చేయాలన్న ఆలోచనను విరమించుకోవాలన్నారు. ప్రైవేట్ విద్యను ప్రోత్సహించడానికి ప్రభుత్వ పాఠశాలలను మూసివేసే కుట్ర చేస్తుందన్నారు. పేద విద్యార్థులకు అన్యాయంచేసే నిర్ణయాలను ఉపసంహరించుకోకపోతే, పాఠశాలల పరిరక్షణకు ప్రజాపోరాటలు నిర్వహిస్తామన్నారు.

## ప్రచార సామాగ్రి వివరాలు తెలియజేయాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మార్చి 13వ తేదీన జరుగనున్న శాసనమండలి ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం లో పోటీ చేసే అభ్యర్థులు రాజకీయ పార్టీలు వారు ఉపయోగించే ప్రచార సామగ్రి వివరాలను తెలియజేయవలసి ఉంటుందని జిల్లా రెవెన్యూ అధికారి, సహాయ రిటర్నింగ్ అధికారి పి. వెంకటరమణ తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన రాజకీయ పార్టీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరపత్రాలు, గోడ పత్రికలు ముద్రించిన ప్రెస్ మరియు వాటి సంఖ్య తెలియజేయాలని చెప్పారు. సీబీఎస్సీ పరీక్షల మూలంగా ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో ఉన్న 202, 203 పోలింగ్ కేంద్రాలను జ్యోతి బాలవిహార్-3 కి మార్చడం జరిగిందని తెలియజేశారు. పబ్లిక్ ప్రైవేట్ ప్రాంతాలలో ఏర్పాటుచేసిన బ్యానర్లు హెూర్డింగ్స్ కు అనుమతికి సంబంధిత యజమాని ఇచ్చిన నిరభ్యంతర ధ్రువ పత్రం సమర్పించవలసి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో రాజాన దొరబాబు (సిపిఐ), సిహెచ్. నాగేశ్వరరావు (బిజెపి), అల్లు రాజు (సిపిఎం), బొలిశెట్టి శ్రీనివాసరావు (టిడిపి) సూపరింటెండెంట్ పి .లక్ష్మిదేవి, డిటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 22 నుండి 25 వరకు శ్రీ నూకంబిక అమ్మవారి దర్శనం నిలిపివేత



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు అయిన అనకాపల్లి శ్రీ నూకంబిక అమ్మవారి ధృవమూర్తికి సంప్రదాయ ప్రకారం వచ్చే నెలలో జరుగు కొత్త అమావాస్య ఉత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 22 నుండి 25వ తేదీ వరకు అమ్మవారి మూల విరాట్ కు రంగులు వెయ్యి నిమిత్తం అమ్మవారి గర్భాలయం దర్శనం నిలిపివేస్తున్నట్టు ఆలయ సహాయ కమిషనర్ చంద్రశేఖర్ తెలిపారు. అంతరాలయంలో శ్రీ ఉత్సవమూర్తి అమ్మవారి దర్శన భాగ్యం మాత్రం యధావిధిగా ఉంటుందని ఆయన తెలిపారు. ప్రతి సంవత్సరం అమ్మవారి ఆలయానికి అమావాస్య జాతర ముందు రంగులు వెయ్యడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అమ్మవారి పునర్దర్శనం భాగ్యం 26వ తేదీ నుండి ఉంటుందని ఆయన తెలిపారు. భక్తులు గమనించవలసిందిగా ఈవో చంద్రశేఖర్ కోరారు

## మింత్ర ఫ్యాషన్ల పట్ల విస్మయాన్ని వ్యక్తం చేసిన తమన్నా భాటియా, విజయ్ దేవరకొండ

**బెంగళూరు, (విశాఖ సమాచారమ్):** మింత్రా తన తాజా బ్రాండ్ క్యాంపెయిన్ 'ప్రతిరోజూ అసాధారణంగా కనిపించండి'లో భాగంగా తన బ్రాండ్ అంబాసిడర్లు తమన్నా భాటియా, విజయ్ దేవరకొండలతో వరుస యాడ్ ఫిల్మ్‌ను విడుదల చేసింది. మహిళల వెస్ట్రన్ వేర్ మరియు ఎత్నిక్ వేర్లను తమన్నా భాటియా ప్రమోట్ చేసే రెండు వాణిజ్య చిత్రాలలో, విజయ్ దేవరకొండ పురుషుల క్యాజువల్ వేర్లను ప్రమోట్ చేసే ఒక యాడ్ ఫిలింలో కనిపించారు. దేశం నలుమూలల ఉన్న వారి లక్షలాది మంది అభిమానులను ఆకర్షించేలా ఫ్యాషన్ కథనాన్ని మిత్రా సమిష్టిగా రూపొందించింది.

బ్రాండ్ క్యాంపెయిన్ గురించి మింత్రా తన వినియోగదారులకు 6000 ప్రముఖ అంతర్జాతీయ, దేశీయ మరియు డీ2సీ బ్రాండ్ల విస్తృత ఎంపికల నుంచి ఉత్తమమైన ఫ్యాషన్, బ్యూటీ మరియు జీవనశైలిని ఉత్పత్తులను విస్తృత శ్రేణి ధరల వద్ద 17 లక్షల ట్రెండ్-ఫస్ట్ స్టైల్లను అందిస్తోంది. బ్రాండ్ క్యాంపెయిన్ ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న ప్రతి వినియోగదారుని కోసం మింత్రా ప్రత్యేకమైన ఆఫర్ను హైలైట్ చేయడం, వారి రోజువారీ ఫ్యాషన్ అవసరాలను తీర్చడం ద్వారా దేశంలోని రోజువారీ ఫ్యాషన్ను ఉన్నతీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. "ప్రతిరోజు అసాధారణంగా ఉండండి" అనే ప్రధాన ఆలోచనతో కూడిన వాగ్దానానికి అనుగుణంగా రూపొందించిన ఈ ప్లాట్ఫారమ్ తన వినియోగదారులు కోరుకునే ఇష్టమైన అంతర్జాతీయ, దేశీయ బ్రాండ్ల విస్తృత శ్రేణి నుంచి ఉత్పత్తులను ఎంచుకునేందుకు అనుమతిస్తుంది. ప్రముఖ బ్రాండ్లకు చెందిన సరికొత్త స్టైల్లు, ట్రెండ్ల విస్తృత శ్రేణికి సులభమైన అందుబాటుతో, వారి రోజువారీ స్టైల్ కొత్త శిఖరాలను చేరుకుంటుంది. దీనితోనే సాధారణ క్షణాలను అసాధారణంగా చేయడంలో సహాయపడుతుందనే ఇన్సైట్ల నుంచి ఈ ఆలోచన వచ్చింది.

**క్రియేటివ్ డైరెక్టర్: ఆదర్ష్ అటల్, అమేయ కోవలే, వర్ధిని చంద్రశేఖరన్, స్వప్నిల్ పాటిల్, అష్టక్ సింగ్, గౌరవ్ కప్దూర్**

**ప్రొడక్షన్ హౌస్: జిగ్జాగ్ ఫిలింస్**

అసోసియేషన్ గురించి తమన్నా భాటియా మాట్లాడుతూ, "ఫ్యాషన్ రంగంలో అగ్రగామిగా ఉన్న బ్రాండ్తో అనుబంధం కలిగి ఉండటం చాలా ఉత్సుకత కలిగిస్తుంది! మింత్రా బ్రాండ్ క్యాంపెయిన్లలో భాగమైనందుకు సంతోషిస్తున్నాను. దేశవ్యాప్తంగా ఉన్న నా అభిమానులకు ఫ్యాషన్ని మరింత అందుబాటులోకి తీసుకు రావడంతో పాటు మింత్రా రోజువారీ స్టైల్ను పెంచుకోవడంలో వారికి సహాయపడుతుంది" అని పేర్కొన్నారు.

అసోసియేషన్ గురించి విజయ్ దేవరకొండ మాట్లాడుతూ, "మింత్రా తాజా బ్రాండ్ క్యాంపెయిన్కు సహకరించడం నాకు చాలా సంతోషంగా ఉంది. నా వ్యక్తిగత, వృత్తి జీవితంలో ఫ్యాషన్ కీలక పాత్ర పోషిస్తోంది.

# బ్రాహ్మశ్రీ నాగులకొండ ఆశ్లేషాచార్య సిద్ధాంతి రచించిన మూడు జ్యోతిష్య గ్రంథాల ఆవిష్కరించిన శ్రీ కంచి కామకోటి పిఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ విజయేంద్ర సరస్వతి స్వామి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** హైందవ ధర్మ ప్రచారంలో భాగముగా వేద విహితమైన జ్యోతిష వాస్తు, ప్రశ్న శాస్త్ర గ్రంధాల ద్వారా ప్రజలు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకుని సుఖమయ జీవనాన్ని సాగించాలని శ్రీ కంచి కామకోటి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి అన్నారు. అక్కయ్యపాలెం శంకరమఠం లో పాతగాజువాక జ్యోతిష సరస్వతీ పీఠం నిర్వాహకులు గ్రంథకర్త దైవజ్ఞ రత్న, జ్యోతిష్య విజ్ఞనభాస్కర్, జ్యోతిష్య వాస్తు విభూషణ్ పండిత నాగులకొండ ఆశ్లేషాచార్య సిద్ధాంతి తెలుగులో అనువదించిన మహాపండిత పద్మ ప్రభుసూరి ప్రణీత" భువన దీపిక "13వ శతాబ్దికి చెందిన ప్రముఖ ప్రశ్న గ్రంథము), మహాపండిత మహారాజు శంభుసింహ ప్రణీత "ప్రశ్న జ్ఞాన ప్రదీప "(15వ శతాబ్దికి చెందిన ప్రముఖ ప్రశ్న గ్రంథము), మహాపండిత సుఖదేవ చతుర్వేది ప్రణీత "మూక ప్రశ్న విచార "రచనలను సువర్ణ దివ్య హస్తములతో ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి మాట్లాడుతూ అత్యంత ప్రాచీన జ్యోతిష్య గ్రంథాలను అందరు చదువుకునే విధంగా తెలుగులో అనువాదించడం శుభపరిణామమన్నారు. నిర్వాహకులు ఆశ్లేష ఆచార్యులు మరియు వెంకట సూర్యచార్యులు , వెంకట యోగాచార్యులు జ్యోతిష్య మరియు వాస్తు విద్యాలయం ఏర్పాటు చేసే దిశగా ఆలోచన చెయ్యాలని స్వామివారు ఆశీర్వదిస్తూ సూచించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమం లో జ్యోతిష్య పండితులు మధుర పాల శంకర శర్మ, పుచ్చా శ్రీనివాసరావు, ప్రముఖ పాత్రికేయులు, కొప్పరపు కవుల కళా పీఠం అధినేత మాశర్మ, మోహన్ పబ్లికేషన్స్ అధినేత రామచంద్రరావు మరియు అనేకమంది జ్యోతిష్య జ్యోతిష పండితులు శాస్త్రాభిలాషులు ఈ కార్యక్రమములో పాల్గొనడం జరిగినది .నాగులకొండ సూర్యాచారి గౌరవ అతిధులుగా పాల్గొన్నారు.

# విజయ దుర్గ దేవి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 9 వ వార్డు హనుమంతువాక, విజయదుర్గ కాలనీ లో విజయదుర్గ దేవి అమ్మవారి ఆలయం 21 వ వార్షికోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన తూర్పునియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు విశాఖ పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు 9 వ వార్డు ఇంచార్జి బుడుమూరి గోవింద్ , 10 వ వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్ విచ్చేసి అమ్మవారి విశేషా పూజాకార్యక్రమాలలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం అందుకొని అనంతరం అమ్మవారి లక్ష కుంకుమార్చన పూజ కార్యక్రమం లో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని అన్నదానం కార్యక్రమం లో పాల్గొని భక్తులకు అమ్మవారి ప్రసాదాన్ని వడ్డించారు.ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, 17 వ వార్డు ఇంచార్జ్ కాళ్ళ శంకర్, కమిటీ నిర్వాహకులు ఎస్ ఎస్ ఎన్ రాజు , నాగభూషణం , జి. కిషోర్ కుమార్ ,మల్లికార్జున రావు , సోమరాజు, తమినాయుడు, ఆలయకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రెండవ విడత 23 లక్షల విలువగల 110 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేసిన జిల్లా ఎస్పీ





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రెండో విడత 23 లక్షల రూపాయల విలువైన 110 మొబైల్ ఫోన్ లను సెల్ఫోఫోన్లు పోగొట్టుకున్న వారికి జిల్లా ఎస్పీ కార్యాలయంలోకాన్ఫరెన్స్ హాల్లో ఎస్పీ గౌతమీశాలి మంగళవారం అందజేశారు మొదటి విడత లో 131 మొబైల్ ఫోన్లు (25 లక్షలు), రెండవ విడతలో 110 మొబైల్ ఫోన్లు (23 లక్షలు) ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుండి రికవరి చేసి భాధితులకు అందజేశారు

అంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు మాత్రమే కాకుండా రాజస్థాన్, ఢిల్లీ , ఉత్తర ప్రదేశ్, ఒరిస్సా, బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల నుండి కూడా బాధితుల ఫోన్లను రికవరీ చేసి అందజేయడం తోబాధితులు ఆనంద%శీ%వ్యక్తం చేశారు.

మొబైల్ ఫోన్ పోతే జిల్లా పోలీస్ వాట్సాప్ నెంబర్: 95052 00100 కు %ఎఱ% టైప్ చేయడం ద్వారా (%ఖఎజూఎశీ-ఎఱశ్రీవ్‌తీఖఎవతీ.ఱఅ% ) లింక్ నొక్కడం ద్వారా పోయిన మొబైల్స్ ఫిర్యాదుల స్వీకరణకు ఎఫ్.ఐ.ఆర్ కట్టకుండా, పోలీస్ స్టేషన్ కు వెళ్లకుండా సులభతరం చేసిన జిల్లా పోలీసులు, మొబైల్ వివరాలను తెలియజేస్తే బాధితులకు త్వరితగతిన అందజేసేందుకు కృషి పోలీసులు కృషి చేశారు . ఈ సందర్భంగా ఎస్పీ గౌతమి షాలిన మాట్లాడితేఈ రోజు 110 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు మంచి సేవలందించేందుకు ఐటీ కోర్ టీమ్ పోలీసులు మొబైల్ ట్రాకింగ్ పై బాగా పని చేస్తున్నారన్నారు. పోయిన మొబైల్ ఫోన్లను రికవరీ చేసేందుకు గట్టిగా ప్రయత్నిస్తున్నామన్నారు.మొబైల్ మిస్సింగ్ గురించి ప్రజలు పోలీసు స్టేషన్ లకు వెళ్ళడం పై అసౌకర్యంగా ఉందని ఫీడ్ బ్యాక్ రావడంతో సులభతరమైన పద్ధతిలో మొబైల్ ట్రాకింగ్ సర్వీస్ వెబ్ సైట్ ను ఏర్పాటు చేశామన్నారు. ఏవరైనా మొబైల్ ఫోన్ పోగొట్టుకుంటే జిల్లా పోలీస్ వాట్సఅప్ నెంబర్ 95052 00100 కు వివరాలు తెలపడం ద్వారా లేదా పోలీసు మొబైల్ ట్రాకింగ్ సర్వీస్ వెబ్ సైట్ కి వెళ్ళి మొబైల్ ఫోన్ వివరాలు అందించవచ్చన్నారు. అప్పై వెంటనే ఐటీ కోర్ బృందం ట్రేస్ చేస్తూ బాధితులకు మొబైల్స్ అందజేసేందుకు కృషి చేస్తుందన్నారు.

మొబైల్ మిస్సింగ్ కేసులలో త్వరితగతిన రికవరీ అవుతున్నందువలన ప్రజలు మొబైల్ మిస్సింగ్ పై ఫిర్యాదులు చేయుటకు ముందుకు వస్తున్నారు. సెల్ ఫోన్లు పోగొట్టుకున్న, చోరి అయిన వాటి పరిష్కారం పై అనకాపల్లి జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు.సెల్ ఫోన్లు రికవరీ చేసి ఇవ్వడం ఆనందంగా ఉందని, జిల్లా ఎస్పీ గారికి, అనకాపల్లి జిల్లా పోలీసులకు సెల్ పోన్లు పొందిన లబ్ధి దారులు , బాధితులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ మొబైల్ రికవరీ మేళా కార్యక్రమంలో అదనపు ఎస్పీ(పరిపాలన) బి. విజయభాస్కర్, అదనపు ఎస్పీ (క్రైమ్స్) పి.సత్యనారాయణరావు, ఇన్స్పెక్టర్లునరసింహారావు, లక్ష్మణ్ మూర్తి, చంద్రశేఖర్, అప్పలనాయుడు, ఐటి కోర్ ఎస్సై రఘు వర్మ సిబ్బంది పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో ఇద్దరు వ్యక్తులు అరెస్టు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** గత సంవత్సరం అక్టోబర్ నెల 18 న పార్వతీపురం పట్టణం లోని సారిక వీధి లో షేక్ రఫీ ఇంట్లో జరిగిన దొంగతనం కేసు లో ఈరోజు ఇద్దరు నేరస్తులను టౌన్ పోలీసు వారు అరెస్టు చేయడం జరిగింది. స్థానిక ఇందిరా కాలనీ వాసులు అయిన సొండి శ్రీధర్, అతని స్నేహితుడు దేవుపల్లి నవీన్ మరొక వ్యక్తి కలిసిగత సంవత్సరం 18తేదీ 10 నెల 2022సంవత్సరం రాత్రి వారాలు పండగ పూర్తి అయిన తరువాత షేక్ రఫీ ఇంటికి సరిగా తాళాలు వెయ్యకుండా నిద్రిస్తున్న విషయం గమనించి మూడవ వ్యక్తిని కాపలాగా ఉంచి, వీరిద్దరూ ఇంట్లో చొరబడి, బంగారు వస్తువులు, డబ్బు ఒక సెల్ ఫోన్ దోచుకొని, వాటాలు వేసుకొని అక్కడినుంచి పరారయ్యారు. %జజూ% కానిస్టేబుల్ ఉదయ్ కుమార్ ఇచ్చిన సమాచారం ఆధారంగా, టౌన్ పోలీసు వారు ఈరోజు పై ఇద్దరినీ అరెస్టు చేసి వారి నుంచి చోరీ సొత్తు రెండు బంగారు ఉంగరాలు, చెవి దుద్దులు, ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. మూడవ వ్యక్తి మరియు మరికొంత చోరీ సొత్తు గురించి పోలీసులు గాలిస్తున్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలకు గ్రీన్ సిగ్నల్



**విజయనగరం:** జిల్లా ప్రజల చిరకాల వాంఛ నెరవేరింది. జిల్లాలో ప్రభుత్వ వైద్యకళాశాల సేవలు త్వరలో ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి. మెడికల్ కాలేజ్ తరగతులను వచ్చే విద్యాసంవత్సరం 2023-24 నుంచి ప్రారంభించేందుకు, నేషనల్ మెడికల్ కమిషన్ అనుమతులు మంజూరు చేసిందని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వైద్య కళాశాలకు 150 ఎంబిబిఎస్ సీట్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. వచ్చే విద్యాసంవత్సరంలో వైద్యకళాశాల మొదటి బ్యాచ్‌కు ప్రవేశాలు జరుగుతాయని తెలిపారు. కాగా రాష్ట్రంలో కొత్తగా మంజూరైన 16 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో, మొట్టమొదటిగా అనుమతులు పొంది ప్రారంభానికి సిద్ధమైన కళాశాల మనదే కావడం విశేషం.

**సర్వజన ఆసుపత్రిలో సౌకర్యాలు**

ప్రభుత్వ వైద్య కళాశాలను తాత్కాలికంగా ప్రారంభించేందుకు, జిల్లా సర్వజన ఆసుపత్రిలో ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆసుపత్రి రూపురేఖలను మార్చివేసి, ఆధునిక వసతులను కల్పించారు. ఆసుపత్రి పరిశరాలను సుందరంగా తీర్చిదిద్దారు. పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించారు. సుమారు 8.6 కోట్ల రూపాయల ఖర్చుతో అవసరమైన భవనాలను నిర్మించి, వసతులను ఏర్పాటు చేశారు. ఔట్ పేషెంట్ రిజిస్ట్రేషన్ రూమ్, లెక్చర్ గ్యాలరీని నిర్మించారు. మొత్తం 30 పడకలతో ఎస్ఐసియు, ఐసియు, ఎస్ఐసియు సదుపాయాలను ఏర్పాటు చేశారు. అత్యాధునిక ఆపరేషన్ థియేటర్‌ను ఇప్పటికే అందుబాటులోకి తెచ్చారు. గర్భిణులు, చిన్నపిల్లల కోసం ఘోషా ఆసుపత్రిని అభివృద్ధి చేశారు. వైద్య కళాశాల ఏర్పాటు కోసం మౌలిక వసతులను కల్పించడమే కాకుండా, దీనికి అవసరమైన ప్రిన్సిపాల్, ప్రొఫెసర్లు, వైద్య నిపుణులు, ఇతర సిబ్బంది నియామకాలను కూడా దాదాపు పూర్తి చేశారు.

**శరవేగంగా ప్రభుత్వ వైద్యకళాశాల**

గాజులరేగ వద్ద 500 కోట్ల రూపాయలతో వైద్య కళాశాల శాశ్వత భవనాల నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో 16 ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రభుత్వం మంజూరు చేయగా, వీటిలో తరగతులను ప్రారంభించేందుకు అనుమతి పొందిన తొలి కళాశాల మనదే కావడం గర్వకారణం. ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులను ఇటీవలే రాష్ట్ర వైద్యారోగ్య శాఖామంత్రి విడదల రజని పరిశీలించారు. రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతోపాటు జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి, ఎపిఎస్ఎంఐడిసి ఎస్ఈ శివశంకర్, ఇఇ సత్యప్రభాకర్ ఈ పనులను పర్యవేక్షిస్తున్నారు. నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ ఆధ్వర్యంలో రోజుకు 200 మంది నిపుణులు నిర్మాణ పనుల్లో నిమగ్నమయ్యారు. ఫలితంగా వైద్య కళాశాల నిర్మాణ పనుల ప్రగతిలో మన జిల్లా, ఇతర జిల్లాలతో పోలిస్తే, మొదటి స్థానంలో ఉండటం విశేషం. సుమారు 35 కోట్ల రూపాయల వ్యయంతో, పివిబి స్ట్రక్చర్ విధానంలో, వైద్య కళాశాల తరగతుల భవనాన్ని త్వరలో ప్రారంభించేందుకు సిద్ధం చేస్తున్నారు. ఇక్కడే ఎంబిబిఎస్ మొదటి సంవత్సర తరగతులను వచ్చే ఏడాది నుంచి నిర్వహించనున్నారు.

# చేయి చేయి కలుపుదాం. రాహుల్ గాంధీ నాయకత్వం బలపరుద్దాం



**అనంతగిరి, (విశాఖ సమాచారమ్):** అనంతగిరిమండలం అనంతగిరి మేజర్ పంచాయతీ పరిధిలో అనంతగిరి పాతకోట మీదుగా సుమారు 10 గ్రామాలకు వెళ్ళు మద్దిగరువు ప్రధాన రహదారి హాథ్ సే హాథ్ జోడో యాత్ర. చేయి చేయి కలుపుదాం శ్రీ రాహుల్ గాంధీ గారి నాయకత్వాన్ని బలపరుద్దాం కార్యక్రమం8వ రోజు లిఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరిజన విభాగ రాష్ట్ర చైర్మన్ శ్రీమతి పాచిపెంట శాంతకుమారిలిలిఈ ప్రధాన రహదారి పరిశీలించగా గిరిజనులు ఆయా గ్రామాల నుండి నిత్యవసర సరుకులు కొనుక్కోని తినడానికి మండల కేంద్రానికి చేరుకోవాలన్న ఈ రహదారి అద్వాన పరిస్థితి ఉంది గర్భిణీ స్త్రీలు 108 వాహనం సౌకర్యం లేకపోవడం వలన అత్యవసర పరిస్థితుల్లో డోలిమోతతోనే గిరిజనులు ప్రయాణిస్తున్నారు గిరిజనులకు వైద్యం కొరకు బయట ప్రపంచానికి రావాలన్నా చాలా దుర్భర పరిస్థితిలో సుమారు పది గ్రామాలు గిరిజన ప్రజలుచాలా ఇబ్బందికర పరిస్థితిలో ఉన్నారు వర్షం పడితే మాలింగివలస గడ్డ పొంగి ప్రవహిస్తే.బాహ్య ప్రపంచానికి రావడానికి బయట వ్యక్తులతో సంబంధం తెగిపోతుంది స్థానిక సంస్థ ఎన్నికల్లో వైసిపి నాయకులు గిరిజనులకు మభ్యపెట్టి రోడ్లు వేస్తాము బ్రిడ్జి కడతాము అన్ని సౌకర్యం కల్పిస్తామని అభివృద్ధి చేస్తాము అని గొప్పలు చెప్పిన వైసిపి ప్రజాప్రతినిధులు ఇచ్చిన హామీ అమలు చేయడంలో విఫలమయ్యారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే గారు స్థానిక ఎంపీ గారు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ గారు ఐటిడి ప్రాజెక్ట్ అధికారి వారు పాడేరు సబ్ కలెక్టర్ గారు స్థానిక ప్రజా ప్రతినిధులు గిరిజనుల మీద చిత్తశుద్ధి ఉంటే స్పందించి తక్షణమే పాతకోట. మాలింగి వలస. రేగం. తేనె పూటు. నందిగుమ్మి.తెల్లరపాడు. మద్దిగరువు సుమారుఈ పది గ్రామాలకు తారు రోడ్డు సౌకర్యం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నాము లేనియెడల కాంగ్రెస్ పార్టీ ద్వారా గిరిజనుల కోసం రోడ్డు సౌకర్యం కోసం భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ ద్వారా ఆందోళన చేయడానికి సిద్ధంగా ఉన్నామని వైసిపి రాష్ట్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ ద్వారా డిమాండ్ చేస్తున్నాము

గిరిజన ప్రజల బ్రతుకు మార్చేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ ధోరణి పాలనపై దండయాత్ర" అని శాంత కుమారి పేర్కొన్నారు. లిమారుమూలగ్రామాలలో గిరిజనులకు వైద్యము.మౌలిక సదుపాయాలుమంచినీరు రహదారి సౌకర్యములు కల్పించడంలో వైసిపి ప్రభుత్వంలి లిపూర్తిగా విఫలమైందిలిలిప్రతి ఒక్క గిరిజన ప్రజలు ఈ యాత్రలో పాల్గొని జయప్రదం చేయాలని బిజెపి పార్టీ వైసిపి పార్టీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని ఆమె పిలుపునిచ్చారు .

ఈ కార్యక్రమలో పిసిసి డెలిగేట్ మెంబర్ పాచిపెంట చిన్నస్వామి అనంతగిరి కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు దిసరి లక్ష్మణరావు అనంతగిరిమండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు నందొల వర లక్ష్మి అరకు వెళ్లి బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోర్రపోతురాజు కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ప్రధాని కృపాకర్ రావు అరకు వ్యాలీ మండల అధ్యక్షుడు బోయి మోహన్ రావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోయి రఘు. కమిడీ లక్ష్మి కార్యకర్తలు. దిసరి సన్యాసిరావు. బోయి కుమార్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే అదీప్ రాజ్ జన్మదిన వేడుకలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పెందుర్తి శాసనసభ్యులు అదీపు రాజు జన్మదిన వేడుకలు సందర్భంగా జీవీఎంసీ 80వ వార్డ్ తాడి గ్రామంలో ఉజ్వల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జన్మదినవేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా 80 వార్డు ఇంచార్జ్ కొణతాల భాస్కరరావు పాల్గొని కేక్ కట్ చేసి పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా ఎమ్మెల్యే గారు పెందుర్తి నియోజకవర్గం లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారని ఆయన కొనియాడారు, రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నతమైన పదవులు చేపట్టాలని కోరుకుంటున్నాం.

ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కోమటి సూరిబాబు,ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు బంతి కొరు గోవిందరాజు, చైర్మన్ సోమరాజు, సెక్రెటరీ రాము, ట్రస్ట్ సభ్యులు, శేఖర్, సాయి మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కంప్యూటర్ సైన్స్ ఫ్రెషర్స్‌డే పోస్టర్ ఆవిష్కరణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్, ఐటి విభాగాల ఫ్రెషర్స్‌డే వేడుకలను మార్చి 18వ తేదీన నిర్వహిస్తున్నారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సోమవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, విభాగాధిపతులు ఆచార్య కె.వెంకట రావు, ఆచార్య కుంజం నాగేశ్వర రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488